స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 130 : : హైదరాబాద్, శనివారము 20 - 5 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

DIRECTOR OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

101417

పశ్చిమ బెంగాలు తాత్కాలిక గవర్నరు

న్యూఢిల్లీ, మే 19

పశ్చిమ బెంగాలు గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు అనారోగ్య కారణాలవల్ల జూన్ 8వ తేదీనుంచి కి పాలాలు దేశాంతరములు తీసుకున్నందున, ఆ అలవుకాలంలో పశ్చిమ బెంగాలు గవర్నరుగా కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీసురజిత్ చంద్రి లాహిరిని రాష్ట్రపతి నియమించారని రాష్ట్రపతి భవన్ నుంచి నేడు వెలువడిన ఒక పత్రికాప్రకటనలో తెలియజేయబడింది.

30 లక్షల గ్యాలన్ల ఇంధన తైలం

హైదరాబాద్, మే 19

ముప్పది లక్షల గ్యాలన్ల పెట్రోలియమ్ ఉత్పత్తుల తీసుకొని రష్యన్ ఆయిల్ టాంకర్ నిన్న విశాఖపట్టణం చేరినది. యీ ముప్పది లక్షల గ్యాలన్లలో 24 లక్షల గ్యాలన్లు సుపీరియర్ కిరసనాయిలు ఆరు లక్షల గ్యాలన్లు హైస్పీడ్ డీసెల్ ఆయిల్ కలదు.

ఈఆయిల్ టాంకర్‌కు రాష్ట్ర పోలీసుమంత్రి ఎం. నరసింగరావు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య వ్యాపారాల అభివృద్ధికి ఇంధన తైలాలు అవసరమని ఆంధ్రప్రదేశ్‌లో ఇండియన్ ఆయిల్ కంపెనీ పనిచేయడాన్ని రాష్ట్రప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని తెలిపారు వీరు.

"జల సంపత్తి మదింపు మాత్రమే మాపని"

కృష్ణా గోదావరి కమిషన్ అధ్యక్షుడు గుల్హాతీ వివరణ

1951 సంవత్సరపు ఒప్పందములోని కేటాయింపులతో ప్రమేయంలేదు

హైదరాబాద్, మే 19

ఆయారాష్ట్రాల మధ్య నదీజలాల కేటాయింపులకు చెందిన 1951 ఒప్పందానికి తమ కమిషన్‌కు ఏ మీ సంబంధములేదనీ 1951లో నిర్మాణములో ఉన్న ప్రాజెక్టులు, కేంద్రము ఆమోదించిన ప్రాజెక్టులు, ప్రణాళికలో చేర్చబడి కేంద్రామోదాన్ని ఇంకా పొందని ప్రాజెక్టులు రాష్ట్రప్రభుత్వము ప్రతిపాదించే యితర ప్రాజెక్టులు-వీటన్నింటికీ కృష్ణాగోదావరీ నదీజలాల అవసరమెంత ఉన్న జలాల సంపత్తి యెంత? అని మదింపు చేయడమే కమిషన్ పని అనీ యీవేళ కృష్ణాగోదావరీ కమిషన్ అధ్యక్షుడు శ్రీఎన్. డి. గుల్హాతీ తెలియ బరిచారు.

శ్రీ గుల్హాతీ యీవేళ విలేఖరులతో ప్రసంగిస్తూ తమ కమిషన్ నివేదిక నవంబరాఖరుకు కేంద్రానికి సమర్పింప బడుతుందన్నారు. ఆ యారాష్ట్రాలతో తమ ప్రాథమిక చర్చలు జూన్ ఆఖరుకు పూర్తికాగలవని కూడా తామాశిస్తున్నామని శ్రీ గుల్హాతీ అన్నారు.

గోదావరినదిలోని మిగులు నీటిని కృష్ణానదికి మళ్ళించే అవకాశాన్ని కూడా తమ కమిషన్ పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. అయితే యీమళ్ళింపునకు అనుకూలమని భావించబడుతున్న ప్రదేశాలేమైనా కమిషన్ దృష్టిలో ఉన్నవా అన్న ప్రశ్నకు శ్రీ గుల్హాతీ మనకు తెలియని ప్రదేశాలుకూడా కొన్ని అనుకూలమై ఉండవచ్చునన్నారు.

గుల్హాతీ కమిషన్ మే 24న బొంబాయి వెళ్తుంది. మైసూరు. ఒరిస్సా. మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు జూన్ మాసములో వెళ్ళగలదు.

గుల్హాతీ కమిషన్ సభ్యులు యీ వేళ గోదావరినదిపై పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి నిశ్చయింపబడిన స్థలమైన ఇచ్చంపల్లి గ్రామానికి వెళ్ళుతున్నారు.

కమీషన్ ఆవశ్యకతలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

కృష్ణాగోదావరీ నదీజలాల సంపత్తిని మదింపు చేయడమే గుల్హాతీ కమిషన్ పని అయినట్లయితే ఇందుకు ఒక కమిషన్ నియామకము అవసరమే కాదని ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడొక ప్రకటనలో అన్నారు. ప్రతిదీ ము నీటిమట్టాల్ని రికార్డుచేసి పెడుతూ ఉండే ఆయా రాష్ట్రప్రభుత్వాలనుండే కేంద్ర జలసంపత్తి మదింపును సంపాదించ వచ్చునని ఆయన సూచించారు.

కమిషన్ నియామకానికి కేంద్రం అవలంబించిన విధానము సరికాదని ఆయన అన్నారు. ఇప్పుడీ కమిషన్ తేల్చిన మదింపుతర్వాత ఏర్పాటయ్యే అంగీకారము అయినా ఉల్లంఘించబడదన్న నమ్మకము ఏమీలేదనీ కేంద్రము మీద ఎక్కువ ఒత్తిడి తేగలవారు అంగీకృతాంశాన్ని తలక్రిందులు చేయగలరనీ శ్రీ విశ్వనాథం అన్నారు.

నీటి మదింపు 26 సంవత్సరాల తరువాత జరగ వచ్చునని 1951 ఒప్పందములో స్పష్టపరుపబడి ఉండగా ఇప్పుడే ఆమదింపు ఉద్దేశముతో కమిషన్‌ను నియమించే అవసరములేదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

తెన్నడీ-నెహ్రూ సమావేశం

ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదన ఏదీలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 19

యు. ఎస్. అధ్యక్షులు కెన్నడీని త్వరలో యూరోపులో కలువబోతున్నటుల ప్రచారమైన వార్తను ప్రధాని నెహ్రూ నిన్న ఖండించారు. జూన్ నెల మొదటి భాగములో ప్రసిడెంటు కెన్నడీని సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను కలువడానికి ప్రధాని నెహ్రూ యూరోపు వెళ్లగలరని ఒక వార్త ప్రచారంకాగా పత్రికా ప్రతినిధులు దానినినెహ్రూదృష్టికి తెచ్చారు. నెహ్రూ తమకు తెలిసినంత వరకు అట్టి సంకల్పము ఏదీ లేదన్నారు.

దక్షిణ కొరియాలో దాదాపు వెయ్యి అరెస్టులు

సియోల్, మే 19

దక్షిణకొరియాలో సైనిక ప్రభుత్వము ఏర్పడిన తర్వాత మూడు దినాలలోనూ కమ్యూనిజాన్ని బలపరుస్తున్నారన్న నేరంపై 990మందిని అరెస్టుచేసినట్లు లెఫ్టినెంట్ జనరల్ డోయరీగ్ ఛాంగ్ నేడు విలేఖరులకు తెలిపాడు.

దక్షిణకొరియా రిపబ్లిక్ ప్రథమ పదాతిదళ సేనాని జనరల్ వీహాన్ వింకూడా అరెస్టు చేయబడినట్లు నేడు తెలిసింది. నిన్నటివిజయోత్సవాలలో పాల్గొనని సైనిక అకాడమీ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ ఛాంగ్ వుంగ్‌సూన్‌కూడా అరెస్టు చేయబడ్డాడు.

సిలోన్ పార్లమెంటులో ఇద్దరి సస్పెన్షన్

కొలంబో, మే 19

సిలోన్ ప్రతినిధుల సభలో గత రాత్రి స్పీకర్ శ్రీ ఆర్.ఎస్.పెల్పోలా పక్షపాతముతో వ్యవహరిస్తున్నట్లారోపించినందున మాజీమంత్రి ఫిలిప్ గుణవర్ధన్, ఆతని తమ్ముడు రాబర్టు గుణవర్ధన్‌లు సభనుండి బయటికి పోవలసిందిగా ఆదేశించబడ్డారు. వీరిరువురు మహాజన ఏకసత్తా పెరుమన పార్టీకి చెందినవారు.

ఫిలిప్ గుణవర్ధన్‌ను వారందినాలు, ఆతని తమ్ముని రెండు వారాలూ సస్పెండు చేశారు.

ఆయుర్వేదాన్ని అమలు పరచడానికి సంబంధించిన బిల్లుపై చర్చ సందర్భముగా యీ సంఘటన జరిగింది.

పోలీస్‌సిబ్బంది గుర్తింపు కార్డులు

ప్రజలు కోరేపక్షంలో చూపడానికి నిర్ణయం

మద్రాసు, మే 19

తమ ఉద్యోగవిధుల నిర్వర్తించే సందర్భంలో ప్రజలు కోరే పక్షంలో చూపడానికి మద్రాస్ రాష్ట్రంలో ఇకనుండి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు మొదలుకొని కానిస్టేబుల్ వరకు ఐడెంటిఫికేషన్ కార్డుల ఉంచుకోగలరని తెలుపబడుతున్నది.

బి. డి. ఎస్. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, మే 19

గత మార్చి నెలలో జరిగిన బి. డి. ఎస్. పరీక్షా ఫలితాలు 1961 మే 21 వ తేదీ ఆదివారము పత్రికలలో ప్రకటించబడతాయి.

చర్చిల్ 87వ జన్మదినోత్సవం

లండన్, మే 19

సర్ విన్‌స్టన్ చర్చిల్ 87 వ జన్మదినోత్సవాన్ని నేడు జరుపుకున్నారు.

చంద్రుని ఉపరితలంపైకి జంతువు ప్రయోగం

బెల్‌గ్రేడ్, మే 19

కాస్మిక్ నౌకద్వారా చంద్రమండలం మీదికి జంతువును పంపడానికి రష్యన్ రోదసీ నిపుణులు ప్లానులు వేస్తున్నారని యుగోస్లావ్ వార్తా సంస్థ తన్‌జుగ్ నేడు తెలుపుతున్నది.

రోదసి నౌకలో జంతువు ఉంచబడిన క్యాబిన్ విడిపోయి చంద్రగ్రహ ఉపరితలంపై దిగగలదని అక్కడి నుండి దానిలో అమర్చబడిన యంత్రత సామాగ్రి చంద్రుని ఉపరితలంపై గల వాతావరణ తదితర పరిస్థితుల భూమికీ అందించగలదని చెప్పబడుతున్నది.

కెన్నడీ-క్రుశ్చేవ్ సమావేశం

వాషింగ్‌టన్‌కు తిరిగి వస్తూ మాక్మిలన్‌తో సంప్రదింపులు

వాషింగ్‌టన్, మే 19

ఆస్ట్రియా రాజధాని వియన్నాలో జూన్ 3, 4 తేదీలలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను యు.ఎస్. అధ్యక్షులు కెన్నడీ కలువగలరని నేడు వైట్ హౌస్ నుండి వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

కృశ్చేవ్‌ను కలసిన తర్వాత వాషింగ్‌టన్‌కు తిరిగి వచ్చేముందు కెన్నడీ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ను లండన్‌లో కలసి సంప్రదిస్తారు. ఈ ఇరువురు ప్రపంచ అగ్రనాయకుల సమావేశం ఇతర దేశాలపై ప్రభావాన్ని చేయగల యెట్టి అంతర్జాతీయ నిర్ణయాల తీసుకోవడానికి కాదని ఉభయ దేశాలసంబంధాలు సక్రమంగానొసాగడానికి అవరోధంగాఉన్న అంశాలు మాత్రమే వీరు చర్చింపగలరని ఈ సమావేశం పరస్పర పరిచయానికి మాత్రమే ఉద్దేశింపబడినదని చెప్పబడుతున్నది. ప్యారిస్‌నుండి వియన్నాకు జూన్ 2వతేదీన కెన్నడీ వెళ్ళగలరు.

సిల్చార్‌లో పోలీస్ కాల్పులు

7 గురి మృతి, 32 మందికి గాయాలు

గౌహతి, మే 19

అస్సాం రాష్ట్ర అధనపు అధికార భాషగా బెంగాలీని గుర్తించాలని కాచార్ సంగ్రామ పరిషత్ ప్రారంభించిన ఉద్యమ సందర్భంగా నేడు సిల్చార్ పట్టణమందు పోలీస్ కాల్పులవల్ల 7 గురు మరణించారు, ముప్పదిఇద్దరు గాయపడినారు.

ఈసంఘటన తర్వాత సిల్చార్‌లో కర్ఫ్యూ విధించబడింది.

మరణించినవారిలో ఒక స్త్రీ, ఒక శిశువు కలరు. ఈ ఆందోళన సందర్భంగా అరెస్టు చేయబడిన తొమ్మిది మంది ఒక పోలీస్ వ్యాన్‌లో తీసుకోపోబడుతుండగా దాదాపు రెండువేల మంది పోలీస్ శకటాన్నిఆపి దానిలో గల పోలీస్‌వారిపై చేయి చేసుకొని నిర్బంధితుల వదలివేశారని శకటాన్ని తగులబెట్టారని తెలుస్తున్నది. ఈలోగా పోలీస్ అదనపు సిబ్బంది వచ్చి ప్రజలు చెదరగొట్ట ప్రయత్నించగా వారిపై ఆందోళనకారులు తిరుగబడినారు.

ప్రజలు ఉద్రిక్తులయి పోలీసులపై ఇటుకపెళ్లలు, రాళ్లు రువ్వ ప్రారంభించారు. ఆపైన పోలీసులు బాష్పవాయువు నుపయోగించారు; తర్వాత లాఠీఛార్జీని జరుపవలసివచ్చింది. అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రానందువల్ల కాల్పులు జరిపారు. ఈ ఉద్యమకారులు దాదాపు వంద మందిని నేటి ఉదయం పోలీసులు తమ అదుపులోనికి తీసుకున్నారు. జిల్లా అంతటా నేడు హర్తాళం ప్రారంభింపబడింది.

భారతదేశం, నేపాలు వర్తక ఒడంబడిక

సమీక్షా సంప్రతింపులు సమాప్తం

న్యూఢిల్లీ, మే 19

భారతదేశం, నేపాలు వర్తక ప్రతినిధి వర్గాలమధ్య సంభాషణలు ముగిసిన తర్వాత యీమధ్యాహ్నం యీ కిందిది సంయుక్త ప్రకటనజారీచేశారు.

భారత దేశము, నేపాలువర్తక, వాణిజ్య ఒప్పందంలోని 13 వ అధ్యాయంలోని నిబంధనల మేరకు ఉభయ దేశాల వర్తక ప్రతినిధివర్గాలమధ్య 1961 మే 11 నుంచి 19 వరకూ న్యూఢిల్లీలో సంభాషణలు కొనసాగాయి. 1961 నవంబరు 1 వ తేదీన అమలులోకి వచ్చిన ఆఒప్పందములో దాని నిర్వహణలోవచ్చేఇబ్బందులను గురించి తడవతడవకూ పరస్పర చర్చలు జరుపుకోడానికి అవకాశం కల్పించబడింది. భారతదేశానికి చెందిన ప్రాంతంగుండా సరుకుల రవాణా జరగాలనీ, మార్గమధ్యంలో అవి ఇంకోవైపునకు మళ్ళించకుండా నిరోధించడానికి అది అవసరమనీ, వ్యాయమైన రక్షణలకు లోబడి యీ విధానాన్ని సులభతరం, శీఘ్రతరం చేయాలనీ ఉభయపక్షాలవారూ అంగీకరించారు. ఈచర్చల ఫలితంగా కుదిరిన అంగీకార పత్రాలపై భారతదేశంలోని నేపాలు రాయబారిశ్రీనాథ్ ప్రకాశ్ భారతప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథన్ సంతకాలుచేశారు. అమోదించిన సిఫారసులు ఆయాప్రభుత్వాలు అధికారరీత్యా ఆమోదించిన మీదట ఉభయపక్షాలూ అమలుజరుపుకొంటాయి. నేపాలుకు రవాణా అయ్యే సరుకుల విషయంలో నిబంధనలమేరకు బాండ్లు తీసుకోవలసి వున్నందున నేపాలు దిగుమతి వ్యాపారుల పెట్టుబడి స్తంభించిపోతున్నదనితెలియజేసినందున దానిని తగ్గించడానికి అంగీకరించారు. సరుకులను పెద్దమొత్తంలో తీసుకోడానికి నేపాలు ప్రభుత్వం ఒక ఏజెంటును నియమించినందున ఆయనవద్ద స్వల్ప మొత్తానికి బాండు తీసుకుంటే సరిపోతుంది. ప్రయాణీకులవ్యక్తిగత సామానులు ప్రత్యేకనిబంధనలకు లోబడకుండా రవాణాకు భారత ప్రతినిధి వర్గం అంగీకరించింది. ప్రత్యేక పరిస్థితులలోరోడ్డుద్వారాకూడా రవాణా చేయడానికి భారత ప్రతినిధివర్గం అంగీకరించింది. ఈ సంభాషణలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి. నేపాలు దిగుమతి వ్యాపారులు ఎదుర్కొంటున్న సిబ్బందులు చాలవరకూ ఇందువల్ల పరిష్కారం కాగలవు.

భాషా అల్పసంఖ్యాక వర్గాల కమిషనర్

హైదరాబాదు, మే 19

భాషా అల్పసంఖ్యాక వర్గాల కమిషనర్ బి. మల్లిక్ అసిస్టెంట్ కమిషనర్ జి. ఎస్. తివారీ నేడు ఢిల్లీ నుండి వచ్చారు. ఇక్కడ వీరు నాలుగు రోజులపాటు ఉంటారు.

పూనా నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరా

పూనా, మే 19

పూనా నగరం, దాని పరిసరాలలో విద్యుచ్ఛక్తి సరఫరా పాక్షికంగా పునరుద్ధరింపబడింది. ఇంకా నీటి సరఫరా సక్రమంగా పునరుద్ధరింపబడలేదు.

కరింగంజ్, మే 19

ప్రివెంటివ్ డిటెక్షన్ చట్టంక్రింద జిల్లా సంగ్రామ పరిషత్తు కార్యదర్శి నళినీకాంతదాస్ నేటి ఉదయము అరెస్టు చేయబడినారు. పి. డి. చట్టంక్రింద మరో ఇద్దరు అరెస్టు చేయబడినారు. వారి పేర్లు రవీంద్రనాథసేన్, నిమిత్ దాస్.

నెహ్రూ-జాన్సన్ చర్చలు

ఢిల్లీ పౌరులతో రోడ్డుప్రక్క నిలిచి అమెరికా ఉపాధ్యక్షుని గోష్ఠి సమావేశం

న్యూఢిల్లీ, మే 19

భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అమెరికా ఉపాధ్యక్షుడు లిండాజాన్సన్‌లు నిన్న సాయంత్రం సమావేశమైనప్పుడు ఇండియా మూడో పంచవర్ష ప్రణాళికను గురించి బడుగు రాజ్యాల అభివృద్ధికి గైకొనదగిన ఆర్థిక సాంఘిక చర్యలను గురించి చర్చించారు. ఈ చర్చలు రాత్రి భోజనానంతరముకూడా కొనసాగి 11 గంటల వరకూ సాగాయి.

అమెరికా ఉపాధ్యక్షుడు లిండాజాన్సన్ నిన్న మధ్యాహ్నము ఢిల్లీ చేరుకున్నారు.

నిన్న సాయంత్రము ఇరువురి చర్చలు విదేశాంగ వ్యవహార శాఖలోని ప్రధాన కార్యాలయములో ప్రారంభమయ్యాయి. జాన్సన్, ప్రధాని నెహ్రూకు కెన్నడీ వ్రాసిన ఒక లేఖను తీసుకువచ్చి ఇచ్చాడు. లావోస్ సమస్య యీ చర్చల్లో రాలేదని తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం లిండాజాన్సన్ రెడ్‌ఫోర్టు వద్ద ఒకచోట కాయనాపి అక్కడ కూడిన జనసమూహంవద్దకు నడిచివెళ్ళి ఇండియాఅ- మెరికాలు స్నేహ రాజ్యాలనీ యీ స్నేహము కొనసాగగలదనీ ప్రకటించాడు. జాన్సన్ రెడ్‌ఫోర్టు చూడబోతున్న విషయము పోలీసులకు గాని, పత్రికల వారికి గానీ, ప్రజలకు గాని ఎవరికీ తెలియదు. జాన్సన్ 6 అడుగుల 8 అంగుళాల ఎత్తుఉన్న మనిషి కావడము వల్ల జనసమూహములో నిలబడ వేదిక లేకుండానే అందరికీ కనబడగలిగాడు. మైక్ లేకుండానే మాట్లాడగలిగాడు. జాన్సన్‌మాట్లాడుతుండడాన్ని గమనించి వెనుక మరోకారులో వస్తున్న ఒక అమెరికన్ దుబాసీ కూడా అక్కడికిచేరి జాన్సన్ ప్రసంగాన్ని హిందీలోకి తర్జుమా చేశాడు.

అమెరికా శాంతిని కోరుతున్నదనీ సర్వమానవజాతి సంక్షేమాన్ని ఆశిస్తున్నదనీ అమెరికా సందేశాన్ని అందజేయడానికి తాను వచ్చానని జాన్సన్ అన్నాడు. ప్రజలకు తగినంత తిండి, కట్టుకోడానికి వస్త్రం, నివాస సౌకర్యాలు, పిల్లలకు విద్య కల్పించడానికి ఇండియాకు పంచవర్ష ప్రణాళిక ఉన్నట్లే అమెరికాకు కూడా ఒక ప్రణాళిక ఉందన్నాడు.

అంతకు పూర్వమే జాన్సన్ ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపి ఉన్నాడు. ఆ చర్చల సారాంశాన్ని కూడా జాన్సన్ యీ సమావేశములో తెలిపాడు. కార్మికుల శ్రేయస్సును సాధించడము విషయములోను అనారోగ్య, అజ్ఞాన, దారిద్ర్యాల నిర్మూలనను సాధించే విషయములోను తాను ప్రధాని నెహ్రూతో మాట్లాడినట్లు ఆయన అన్నాడు.

(చివర పేజీ చూడుడు)

తిరుగుబాటు దార్ల విడుదలకు కాస్ట్రో షర్తు

హవానా, మే 18

500అమెరికన్ బుల్ డోజర్లు గాని లేక ట్రాక్టర్లు గాని ఇచ్చే పక్షంలో గత ఏప్రిల్ లో జరిగిన దాడి సందర్భంగా క్యూబా ప్రభుత్వం పట్టుకొన్న తిరుగుబాటు దార్లవదలి చేయగలదని ప్రధాని ఫిడల్ కాస్ట్రో ప్రకటించాడు.

తెయిరో సన్నాహక సభ

భారత ప్రభుత్వం తరపున శ్రీ ఆర్. కె. నెహ్రూ హాజరు

న్యూఢిల్లీ, మే 19

కెయిరోలో జూన్ నెల మొదటి వారములో జరుగగల తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశము సన్నాహక సభకు భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉన్నత కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ హాజరవుతారు.

నిన్న యీ అంశాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలు ప్రతిపాదిస్తున్న తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రభుత్వము సమ్మతిస్తున్నట్లేనా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ముందు సన్నాహక సభకు వెళ్ళుతున్నాం కదా తరువాత విషయము అప్పుడే తెలుతుందన్నారు.

టిబెట్‌లో చైనా నిబంధనల సడలింపు

ప్రజా కమ్యూన్ల పథకం వైఫల్యం పొందిన ఫలితం

గాంగ్‌టక్ (సిక్కిం), మే 19

టిబెట్‌లో అనుసరించబడుతున్న కఠిన విధానాన్ని మార్చుకొని కొంత సడలింపబడిన విధానాన్ని అనుసరించాల్సిందిగా లాసాలోని చైనా కమాండర్‌కు పెకింగ్‌నుండి ఆదేశాలు పంపబడినాయని తెలుస్తున్నది.

టిబెట్‌లో రెండు సంవత్సరాలుగా చైనా ప్రయత్నాలు సాగించినప్పటికీ ప్రజా కమ్యూన్లను ఏర్పాటు చేయడంలో కమ్యూనిస్టు చైనా వైఫల్యాన్నే ఎదుర్కొన్నదనీ యీ ఆదేశాలు ఆ వైఫల్యానికి సూచనలనీ పరిశీలకులు భావిస్తున్నారు.

టిబెట్‌లో నిబంధనలు నాల్గు సంవత్సరాల పాటు సడలించబడుతాయని గత మాసంలో లాసా రేడియో ప్రకటించింది. ఈలోగా టిబెట్‌ను పోలిభారానికి అనుకూలముగా మార్చడంలో తమకు వీలైన సంస్కరణల్ని ప్రవేశ పెట్టుకోడానికి అవకాశం ఇవ్వబడుతున్నట్లు భావించబడింది. ఈ నిబంధనల సడలింపువల్ల టిబెటన్లు తమ పొరాల్లో తాము తోచినట్లు పనులు సాగించుకోవచ్చు. ఇండియాతో మునుపటి మాదిరిగానే వ్యాపారం సాగించుకోవచ్చునట. ఇందుకు చైనా సర్వ సహాయమూ చేస్తుంగటకూడా.

దక్షిణ కొరియా ప్రభుత్వం పట్ల యు. ఎస్. విధానం

సియోల్, మే 19

దక్షిణ కొరియాలో మూడు రోజులక్రితం ఏర్పడిన రెవల్యూషనరీ కౌన్సిల్ ప్రభుత్వంతో తాము స్నేహ విధానాన్నే అవలంబిస్తున్నటులయునైటెడ్ స్టేట్సు రాయబార కార్యాలయం నేడు ప్రకటించింది. ఐతే ఈ ప్రభుత్వాన్ని తాము గుర్తించుతున్నదీ లేనిదీ యు. ఎస్. రాయబార కార్యాలయం వారు చెప్పనిరాకరించారు

ఆత్మకూరుతాలూకాలో ఇంకా గ్రామోద్యోగుల సమ్మె?

హైదరాబాదు, మే 19

గ్రామాధికారుల సమ్మె సమాప్తమైనప్పటికీ ఆత్మకూరు తాలూకాలోని గ్రామాధికారులు జమాబందికి హాజరు కాలేదని యిక్కడికి వార్తలందాయి.

ముతనూరులో కూడ గ్రామ మున్సిఫ్ మినహా మరే అధికారీ యిందు పాల్గొనలేదనీ పరిస్థితి ప్రశాంతముగా వున్నదనీ తెలుస్తున్నది.

బంజర్లపంపకం సమస్య

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్, మే 19

రాష్ట్రంలోని ప్రభుత్వ బంజర్లను పంపకంచేసే సమస్యను గురించి గత బడ్జెట్ సమావేశాలలో ఉభయసభలకు చెందిన సభ్యులు చేసిన సూచనల దృష్ట్యా వాటిని రాష్ట్రప్రభుత్వం పునః పరిశీలించి హరిజనులకు గిరిజనులకు, హరిజన క్రైస్తవులకు వెనుకబడ్డ కులాలవారికి యీభూములను పంపకంలో ప్రాధాన్యంయివ్వాలని ఉత్తర్వులు జారీచేసిందని ప్రభుత్వం ప్రకటించింది. భూముల నాక్రమించుకొని అనుభవిస్తున్నవారికి రాజకీయ బాధితులకు కొత్తవుత్తర్వులు వర్తించవని ప్రకటనలో పేర్కొనబడినది.

అందుబాటులోవున్నబంజర్లకొరకు వచ్చిన దరఖాస్తులు సరిస్కారం కావలసి వున్నాయని వాటిని పరిశీలించి రాష్ట్రంలోని భూములను మంజూరు చేయుటకు గడువును 1961 డిసెంబరు 31 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం తన ప్రకటనలో వెల్లడించింది.

రాష్ట్రంలోనిప్రాజెక్టుప్రాంతాలకు చెందిన భూములను పంపకం విషయంపై నిషేధం తొలగించబడింది. నిర్మాణంలోఉన్న ప్రాజెక్టులు, మూడో పంచవర్షప్రణాళికలో చేరిన ప్రాజెక్టు ప్రాంత భూములకే నిషేధం వర్తిస్తుంది.

దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్‌ల అరెస్టు

జోహాన్స్‌బర్గు, మే 19

ఈ మాసాంతములో దక్షిణాఫ్రికా రిపబ్లిక్ కానున్న సందర్భంలో జరుపబడే ఉత్సవాలు కార్యక్రమాలు శాంతియుతంగా కొనసాగాలనే ఉద్దేశ్యముతో గత బుధవారమునాడు దక్షిణాఫ్రికా పోలీసులచే వేలకొలది ఆఫ్రికన్‌లు అరెస్టు చేయబడినారు.

కేంద్ర సంగీత సలహా సంఘం

న్యూఢిల్లీ, మే 19

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన భారత కళా భవన్ అనరరీ డైరెక్టరుశ్రీరామకృష్ణన్ దాస్ కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ శాఖాకు కేంద్ర సంగీత సలహా సంస్థలో రెండేళ్లపాటు సభ్యులుగా నియమించబడ్డారు. సంగీతం విషయములో ఆకాశవాణి విధానాన్ని రూపొందించడానికి యీ సంఘం సలహా ఇస్తుంది.

మానుకోట తాలూకాలో 2 కొత్త పోలీసు స్టేషన్‌లు

మానుకోట, మే 19

నర్సంపేట సబ్ డివిజన్‌కు చెందిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ చిన్నికృష్ణారావు యీనెల 17న తాలూకాలోని బలపాల, నాగారం అందు నెలకొల్పబడ్డపోలీసుస్టేషన్‌లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ రెండు స్టేషన్‌లకు లింగారెడ్డి, పయ్యడ్ హుస్సేన్‌లు సబ్ ఇన్సుపెక్టర్‌లుగా నియమితులయినారు. (మా.వి)

ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో

ఆంధ్రప్రజాపార్టీ ఆధ్వర్యాన శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి మే 21 వ తేదీ సాయంత్రం 6గంటలకు జరుగుతుంది.

బోధన్ ఫ్యాక్టరీలో 25నుండి చెరకు తీసుకోరట

రైతులు 6 లక్షలవరకూ నష్టపడే సూచన: నిజాంసాగర్ మెయిన్‌కెనాల్ మరమ్మతు వాయిదావేస్తే నష్టం ఉండదట

(మావిలేఖరి)

నిజామాబాద్, మే 19

నిజాం చక్కెర ఫ్యాక్టరీ వారు మే 25నుండి చెరుకు తీసుకొనబడదని యాజమాన్యం తరపున ఒక ఉత్తర్వు వెలువడినది. ఈ ఉత్తర్వు మూలముగా చెరుకుఉత్పత్తి దారులలో ఆందోళన బయలు దేరినది ప్రస్తుతము దాదాపు 15వేలటన్నుల చెరుకు నిలవ ఉన్నదని అంచనా వేయబడుతున్నది. ఫ్యాక్టరీ అధికారులు చెరుకుతీసుకొని పజాన రైతులకు రు. 6 లక్షలనష్టము వాటిల్లగలదట. నిజాం చక్కెర ఫ్యాక్టరీ నిజాంసాగర్ కాలువ నీటి సరఫరాతో నడుపబడుతున్నది కాని మెయిన్‌కెనాలు మరమ్మతు సందర్భముగా మే 28 నుండి నీటి సరఫరా ఆపివేయబడునని తెలిసినది. ఒకవారం రోజులు యీ నీటిసరఫరా బందుచేయడము వాయిదావేస్తే ఫ్యాక్టరీ నడుచునని ఆలానడిస్తే ప్రస్తుత నిల్వగల చెరుకు వాడబడి రైతులు నష్టమునకు గురికారని తెలియుచున్నది.

ఒరిస్సాలో నెహ్రూ ఎన్నికల ప్రచారం

కటక్, మే 19

ఒరిస్సా మధ్యంతర ఎన్నికల సందర్భంగా ప్రధాని నెహ్రూ రెండు రోజులపాటు కాంగ్రెసు ప్రచారాన్ని చేయుటకు ఈ నెల 25వ తేదీన రాగలరు. శ్రీ నెహ్రూ ఒరిస్సా రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు పర్యటిస్తారట.

దీవిసీమలో శృంగేరి పీఠాధిపతుల సంచారం

అవనిగడ్డ, మే 19

శ్రీపూజ్య చరణులు శ్రీ మదభినవ విద్యాతీర్థ స్వామివారు యీ నెల 9వ తేదీ సాయంత్రము బందరునుంచి అవనిగడ్డకు దయచేసిరి. భీమా కేసరి శ్రీ తంగిరాల వీరరాఘవయ్య తమ భవనమునకు శ్రీసీతారామాంజనేయ అగ్రహార ద్వారమున పూర్ణకుంభముతో స్వాగత మొసంగి ధూళిపాద పూజ యొనర్చిరి. వారిభవనములోనే శ్రీవారి పీఠమును నిల్పిరి. 10వ తేదీ స్వామివారు హంసలదీవి కృష్ణాసాగర సంగమ క్షేత్రమునకు స్నానమునకు వెళ్ళి వచ్చిరి. త్రోవలో కోడూరు బ్రాహ్మణ సంఘమువారు పాదపూజ యొనర్చిరి.

11వ తేదిన శ్రీ చంద్రమౌళీశ్వరులకు నిత్యము జరిగే రాజతాభిషేకమునకు రజత కుంభమును సమర్పించిరి. శ్రీవారికి ప్రథమ పాదపూజయు భిక్షా వందనమును చేసిరి. విరివిగా అన్నప్రదానమును చేసిరి. ఆసాయంత్రము దీవిశాలూశాలోని ప్రజలేగాక గుంటూరు జిల్లానుండికూడా వేలాది ప్రజలు వచ్చి మహాజనసభలో పాల్గొనిరి. దీవిసీమ ప్రజల తరఫున శ్రీపడిద వీర భద్రరావు (వకీలు), దేవస్థానముల తరఫున శ్రీమాన్ దీవి నరసింహాచార్యులు స్వాగత సన్మానపత్రములను సమర్పించిరి. శ్రీవారు భక్తిని గురించి ఉపదేశించిరి. శ్రీ రామయ్యగారి ఆస్థాన పండితులు నరసింహాచార్యులవారికి శ్రీస్వామి వారి జగద్గురు పీఠము తరఫున బంగారుజరీ శాలువ పండిత శాలువానిచ్చి సత్కరించిరి. శ్రీరామ సాంగ వేదపాఠశాల ఉపాధ్యాయులు శ్రీసాంగవేద భాస్కరకుప్పా లక్ష్మావధానులకు శ్రీ తంగిరాల ఆంజనేయ సోమయాజులకు లోగడనే పండితశాలువలు ఇచ్చియుండిరి. రాత్రి బంగారు పల్లకీలో పురవీధుల నూరేగిరి. 12వ తేదీ ఉదయము దేవాలయములను సందర్శించిరి. ఈరోజు శ్రీ వీరరాఘవయ్య బంగారు పుష్పములతో పాదపూజ యొనర్చిరి. అవనిగడ్డ గ్రామములో శివాలయము మేనేజింగు ట్రస్టీ, వేమూరి జోగప్ప, పోతరాజు శారదాంబ, లళ్ళాపయిల గంగయ్యపాదపూజలు నభివిరి. నాగాయ లంకలో 8 పాదపూజలు జరిగినవి. ఈ రోజు అవనిగడ్డ బ్రాహ్మణ సంఘమువారు భిక్ష చేసిరి. శ్రీ లక్ష్మావధానులకు గృహ నిర్మాణమునకు ధనరూపముగాను, గాన్నార్వ శ్రీ త్రోవి సత్యనారాయణకు పండిత శాలువను బహూకరించిరి. సాయంత్రము సభులకు ఫలమంత్రాక్షత తలనొసంగి ఆశీర్వదించి ప్రస్థానమును సాగించిరి. తిరిగి 19వ తేదీ సాయంత్రమునకు హంసల దీవికివచ్చి 14వ తేదీ సాగర సంగమ స్నానమొనర్చిరి. గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరునుంచి వచ్చిన వారు శ్రీ వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో భిక్షావందనమును చేసిరి. రాత్రికి శ్రీ కాళహస్తీక్షేత్రమునకు వెళ్ళి 15వ తేదీ సంగీత భరత శాస్త్రములకు కళారాధక క్షేత్రమగు కూచిపూడికి వేంచేసిరి.

గాంధీనగర్‌వద్ద నూనె బావులు

అహ్మదాబాద్, మే 19

గుజరాత్ నూతన రాజధానీ ప్రదేశం గాంధీనగర్‌లో నూనె గనులు కనుగొనబడ్డట్లు తెలుస్తున్నది.

ఈ ప్రదేశం అహ్మదాబాదుకు 15 మైళ్ళ దూరంలో ఉంది. రష్యా నిపుణుల సహాయంతో సహజ వాయువులు నూనెల కమిషన్‌వారు వాలుగు వారాల క్రితం త్రివ్వకం ప్రారంభించారు.

ఈ వార్త అధికారికంగా ఇంకా ధృవపరచబడలేదు.

ఇక్కడ పడిన నూనె అంఖలేశ్వర్ వద్ద లభించిన నూనెవలెనే నాణ్యమైనదేనని అనుకుంటున్నారు.

నేడే చూడండి:

రాజ మకుటం

తా॥ ఎన్. టి. రామారావు, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ.

జగత్ టాకీస్

సైదాబాద్

ఆటలు: 3-0, 6-15 మరియు 9-30

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ షష్ఠి పూర్తి పుష్యమి రా. 2-29 ఉ.వ. 8-29 మొ: 10-17 వరకు (శాలివాహన శకము: 30-2-1883) 20-5-1961 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

20 మే 1961

శని వారము

> "తనయందు తోచు విషయము లనుభవ గోచరములగుట యది మాయా సంజనిత స్వప్నంబై యాత్మునికిం దనుఁ గాన లేని మోసము దెచ్చున్."
>
> — భారతము (శాంతి)

రాజధానీ నగరములో హత్యలు

రాజధానీ నగరములో యీమధ్య హత్యల సంఖ్య పెరుగుచున్నది. నిన్నటి మా పత్రికలో ప్రకటితమైన వార్తాప్రకారము ధూల్‌పేటలో ఒక దుకాణపు యజమానిని ఆయన ఇంటిలోనే ఆయన సేవకుడు కత్తితో పొడిచి చంపినట్లు తెలియుచున్నది. ఈహత్య నగరములో జరిగిన మొదటి హత్య కాదు. గడచిన మూడునెలలలో యిటువంటిహత్యలు పదమూడు జరిగినవి. రాష్ట్ర రాజధానీ నగరములో నెలకునాలుగుహత్యలు జరుగుట అత్యంత దారుణమైన విషయము.

రాజధానీ నగరములో కేవలము హత్యలేకాదు, యితర విధాలైన నేరాలు గూడ హెచ్చుగా జరుగుచున్నట్లు వార్తలు తెలుపుచున్నవి. జిల్లాలలో గూడ నేర మనస్తత్వము అభివృద్ధి చెందుచున్నట్లు కొన్ని వార్తలు తెలుపుచున్నవి. అందుచేత యీ నేరాల నిరోధము కొరకు నేర మనస్తత్వ వ్యాప్తిని తొలగించుట కొరకు సరియైన యేర్పాటులు తత్క్షణమే జరుగవలసి యుండును. లేకపోయిన చో యిందువలన ప్రజలలో తీవ్రమైన ఆందోళన వ్యాపించగలదు. హోం శాఖ యీ విషయమై తగుశ్రద్ధతో పని జేయవలసి యుండును. ఇటువంటి సంఘటనలు పోలీసుశాఖ సమర్థతకు కళంకము కలిగించుచున్నవి.

ఈ సందర్భమున మరికొన్ని సంగతులు గూడ ఆలోచించదగియున్నవి. ప్రతిసారి హత్య జరిగిన తరువాత చేయవలసిన పోస్టుమార్టం మొదలైనపనులుజరుగుచున్నవి. కాని యిప్పటివరకు యీ హత్యలకు కారణభూతులైన వారిని పట్టుకొని చారికి తగుశిక్ష విధించినట్లు కానరాదు. నగరములో జరిగిన హత్యల వివరాలను పరిశీలించగా యివి చాల స్వల్పమైన జగడాలను పురస్కరించుకొని జరిగినట్లు తెలియుచున్నది. యజమాని సేవకుల మధ్య జగడాలు సహజముగా ప్రతిరోజుజరుగుచునేయుండును. ఇటువంటి జగడాలు హత్యలకు దారిదీయుట అత్యంత దారుణమైన సంఘటన. ఇంతకు పూర్వము జరిగిన హత్యలకు గూడ వ్యక్తిగతమైన కలహాలు కారణమైనట్లు తెలియుచున్నది. విశేషించి యీ హత్యలు చార్‌మినార్, ధూల్‌పేట వంటి ప్రాంతాలలో జరుగుట గమనించదగిన విషయము. మొత్తముమీద నగరములో పోలీసుశాఖ యేర్పాటులు సమర్థవంతముగాను, తృప్తికరముగాను లేవని యిందువలన తెలియుచున్నది.

ఒకటి, రెండుహత్యలు జరిగిన తరువాత పోలీసుశాఖ వీని నివారణకై గట్టికట్టుదిట్టాలు గావించవలసి యుండెను. కాని గడచిన మూడు నెలలలో జరిగిన పద మూడు హత్యలు యీ కట్టుదిట్టాలు జరుగలేదని ఋజువు చేయుచున్నవి. దోషులైన వారినిపట్టుకొని శిక్షించకపోవుట గూడ హత్యలు పెరుగుటకు ఒక కారణమై యుండవచ్చును. ఇప్పటివరకు జరిగిన హత్యలలో అందుకు కారకులైనవారు యెవరును యిప్పటివరకు శిక్షింపబడినట్లు కానరాదు. పోలీసుశాఖ సమర్థతను అభివృద్ధిచేసి, రాజధానీ నగరములోను, జిల్లాలయందును నేరాలను నివారించి, నేర మనస్తత్వమును నిరోధించుటకు తృప్తికరమైన యేర్పాటులు జరుగవలసి యుండును. హోం శాఖ అప్రమత్తతతో, సమర్థవంతముగా పనిజేయవలసియుండును.

జిల్లాలలో నీటికొరత

—o—

జిల్లాలనుండి మాకు చేరుచున్న వార్తల ప్రకారము యీ సంవత్సరము పల్లెటూళ్లలో నీటి కొరత హెచ్చుగా నున్నట్లు తెలియుచున్నది. ఇందువలన మనుష్యులకు, పశువులకు మిక్కిలి యిబ్బంది కలుగుట సహజమే. వరంగల్ జిల్లాలో అనేక గ్రామాలయందు నీటికొరత ఒక తీవ్రమైన సమస్యగా పరిణమించినట్లు తెలియుచున్నది. ఈ నీటి కొరతను నివారించి, ప్రజలకు మంచి నీటి సదుపాయము గావించుటకు సకాలములో సహాయము జరుగవలసి యుండును. ప్రభుత్వము యీ విషయములో సానుభూతితో తగు చర్యలను దీసికొనుచున్నట్లు తెలియుచున్నది. పంచాయతీ సంఘాలు, బ్లాకు సమితులు, జిల్లాపరిషత్తులు యీ విషయమై పరిశీలించి, తమ ప్రాంతములో నీటి కొరతను నివారించుటకు కావలసిన కార్యక్రమాలను రూపొందించి, వానిని అమలు జేయగలవని ఆశించుచున్నాము.

భావసమైక్యతకు విద్యా కార్యక్రమాలు

డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షతన సంఘం నియామకం

న్యూఢిల్లీ, మే 19

భారత జాతీయ జీవనంలో భావసమైక్యతను పెంపొందించడానికి విద్యారంగం వహించే పాత్రను పరిశీలించి సముచితమైన పథకాలనుసూచించడానికి కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షతను పదిమంది సభ్యులుగల ఒక సంఘాన్ని నెలకొల్పారు.

ఆ సంఘంలో యీ క్రింది సభ్యులున్నారు: డాక్టర్ సంపూర్ణానంద్ (అధ్యక్షుడు), శ్రీమతిఇందిరాగాంధీ, ప్రొఫెసర్ టి. యం. అద్వాని, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (యం.పి), శ్రీ యం. హెచ్. సామ్యూల్ (యం పి), ప్రొఫెసర్ యం. యన్. శ్రీనివాస్, భాయ్‌జోధ్‌సింగ్, శ్రీ ఎ ఇ టి బారో (యం పి), శ్రీ అశోక మెహతా (యం పి), శ్రీ ఎ.ఎ. ఫిజీ.

1960 నవంబరు 4, 5 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం సిఫార్సుల మేరకు ఈ సంఘం నెలకొల్పారు. పరిశీలనాంశాలు: జాతీయ జీవనంలో భావసమైక్యతకు విద్య యొక్క పాత్ర ఏమిటో పరిశీలించి, దాని అభివృద్ధికి అవరోధంగా వున్న వాటిని గురించి విచారించడం, భావసమైక్యతను పటిష్టము చేయడానికి యువజనులకు, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులకు నిర్దుష్టమైన, ప్రయోజనకరమైన విద్యా కార్యక్రమాలను సిఫార్సు చేయడం.

ఉద్గ్రంథ రచనకు ఇదికాలం కాదా?

"ఆంధ్రప్రతాపరుద్ర యశోభూషణం" ఆవిష్కరణ సభలో సాహిత్య చర్చ

(మా విలేఖరి)

హైద్రాబాదు, మే 19

ఉద్గ్రంథాల రచనను ప్రభుత్వం ప్రోత్సహించి ధనసహాయం చేస్తుందని యీనాడు ఉద్గ్రంథాలేమి రాకపోవడము విచారకరమనీ మొన్న కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో జరిగిన ఒక సాహిత్య సభకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

ఈ సాహిత్యసభలోనే ప్రసంగించిన శ్రీదాశరథి యీనాడు ఉద్గ్రంథాలు రావడంలేదేమన్న పరామర్శకు జవాబుగా ఒక నాటి కొలబద్దతో యీనాడూ కొలవబూనడం పనికిరాదనీ రామాయణం వంటి గ్రంథం యీనాడు రాదేమని అడగడం అంత సబబైన ధోరణికాదనీ అయినా శ్రీరాముని చిత్రించినట్లే గాంధీ మహాత్ముని చిత్రిస్తూ మరో వందేళ్ళ తేడైనా ఉద్గ్రంథం రచింపబడవచ్చుననీ అన్నారు. గాంధీజీ మనకు దాదాపు సమకాలీనుడు. ఆ సమకాలీనత్వం కొంత చారిత్రక స్థాయిగా మారి గాంధీజీకి చెందిన కొన్ని సత్యాలు మరుగునబడి కొన్ని అద్భుతాలు కథలుగా చెప్పుకొనే వాతావరణం ఏర్పడినప్పుడా ఉద్గ్రంథ రచన జరుగుతుందని శ్రీ దాశరథి అభిప్రాయము వెల్లడించారు. డా॥ బి రామరాజు కవులకు పోషణ ప్రోత్సాహం లేకపోవడం వల్లనే ఉద్గ్రంథాలు బయల్పడడం లేదని ప్రభుత్వం ప్రోత్సాహం యిస్తామని వాగ్దానము చేస్తే ముగుసపడిఉన్న కొన్ని ఉద్గ్రంథాలను తాను లభింపజేయగలననీ ప్రస్తావించారు.

నిన్న సాయంత్రం "ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణం" అను లక్షణ గ్రంథానికి యీసభలో ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ఆవిష్కరణోత్సవం జరిపారు. విద్యానాథ విరుదాంచితుడైన అగస్త్యుడను విద్వాంసుడు వ్రాసిన ప్రతాపరుద్రీయమను లక్షణ గ్రంథానికి యిది శ్రీమాన్ చలమచర్ల రంగాచార్యులవారి అనువాదపు ద్వితీయ ముద్రణం.

తెలుగువారి రాజకీయ రాజధానిగా మాత్రమేకాక సారస్వత రాజధానిగా కూడా వెలుగొందిన ఓరుగల్లులో రాజపీఠాన్ని అధివసించి తెలుగు నేలను పాలించిన కాకతి వంశీయుల చరిత్రను శ్రీలక్ష్మీరంజనం తమప్రసంగంలో పేర్కొంటూ విద్యానాథుని గ్రంథంవల్ల ప్రతాపరుద్రుని నాటిచారిత్రకాంశాలుకూడా వెల్లడవుతున్నాయన్నారు.

ఆంధ్రప్రతాపరుద్రయశోభూషణానికి విపులమైన పీఠికవ్రాసిన శ్రీమాన్ ఈయుణ్ణి వెంకటవీరరాఘవాచార్యులు ప్రసంగిస్తూ శ్రీమాన్ చలమచర్ల వారి అనువాద కౌశల్యాన్ని వివరించారు. చలమచర్లవారే రచించిన మరోలక్షణ గ్రంథం కూడా ఉందనీ అది కూడా ప్రచురింపబడాలనీ ఆయన ప్రతిపాదించారు.

డా॥ గిడుగు వెంకటసీతాపతి ప్రసంగిస్తూ లక్షణ గ్రంథాల్ని బాలలకు -పామరులకు- అర్థమయ్యే సాధారణ శైలిలో సాధారణోదాహరణలతో రచించడానికి పండితులు పూనుకోవాలని సూచించారు.

సభలో శ్రీవానమామలై వరదాచార్యులు రచించిన పోతన కావ్యం నాలుగాశ్వాసాలు(అసలు 12 ఆశ్వాసాలు) ముద్రింపబడిపడిఉన్న విషయం ప్రస్తావనకు వచ్చింది ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య సహాయం యీ సందర్భంగా అర్థించ బడింది కూడా. తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ సంజీవయ్య పోతన కావ్యప్రస్తావనతెచ్చారు.

సభలో శ్రీగరికిపాటి లక్ష్మీకాంతయ్య, శ్రీనిడదవోలు వెంకట్రావు పద్యాశీస్సులందజేశారు.

గ్రంథకర్త శ్రీ రంగాచార్యులు ఉచితరీతిని జవాబిచ్చారు.

ఇద్దరు ఒంగోలు కౌన్సిలర్ల సభ్యత్వం రద్దు

(మా. వి)

ఒంగోలు, మే 19

ఒంగోలు పురపాలక సంఘమునందు సభ్యులైన శ్రీయుతులు కొప్పరపు రామబ్రహ్మానందరావు, శృంగారపు సీతారామయ్య నాయుడులు మదరాసు జిల్లా మునిసిపాలిటీల చట్టమునందలి 60 వ సెక్షను, సబ్-సెక్షను (1) యందలి ఒకటవ క్లాజు ననుసరించి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో జరిగిన 3 సాధారణ సమావేశములకు హాజరు కానందున, ఒంగోలు పురపాలక సంఘములో వారు ఇరువురి సభ్యత్వము రద్దుఅయినట్లు ఒంగోలు మునిసిపల్ కమీషనర్ శ్రీ యన్. రామశాస్త్రులునాయుడు నోటీసులు పంపారు.

గడచిన పదేళ్లుగా దేశం సాధించిన ప్రగతి

కేంద్రప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా వివరణ

నైనిటాల్, మే 19

దేశంలో జాతీయాదాయం 1950-51 నుండి యీనాటికి 41.6 శాతం పెరిగిందనీ తలసరి ఆదాయం 16.9 శాతం పెరిగిందనీ కేంద్ర ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా తెలిపారు. దేశంలోని వ్యవసాయ ఉత్పత్తి 41 శాతం పెచ్చిందనీ పారిశ్రామిక ఉత్పత్తి మాత్రం 95 శాతం ఎక్కువయిందనీకూడా ఆయన ప్రకటించారు.

పంచవర్ష ప్రణాళికలపై ఆలిండియా కాంగ్రెసు కమిటీ విజ్ఞానాత్మక శిక్షణ శిబిరాన్ని యిక్కడ నిర్వహిస్తున్న సందర్భంగా శ్రీ మిశ్రా శిబిర సభలో మాట్లాడుతూ నిన్న యీ అంశాలను వెల్లడించారు.

మెథడిస్టు ఉన్నత పాఠశాలలో 30మంది టీచర్ల తొలగింపు

ఉపాధ్యాయులలో ఆందోళనపై శ్రీ రాఘవాచార్యుల ప్రకటన

హైద్రాబాదు, మే 19

శాసనమండలి సభ్యులు, శ్రీ వి పి. రాఘవాచార్యులు ఈ దిగువ పత్రికా ప్రకటన గావించుచున్నారు:

"హైదరాబాదు నగరంలోని మెథడిస్టు బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రిన్సిపాల్, ఆ పాఠశాలలోని సుమారు 30మంది ఉపాధ్యాయులకు, సమ్మేళనంవలన ప్రయోజనము ఉండవచ్చుననీ మన ప్రభుత్వపు సెక్యులర్ దృక్పథాన్ని బలపరచడములోను భారతీయుల సమైక్యత సాధించడంలోను యీ సమ్మేళనము ఉపయుక్తపడవచ్చుననీ పేర్కొన్నారు.

మతవర్గ ప్రాతిపదికపై సమ్మేళనాల్ని జరుపడము కాంగ్రెసుకు సమ్మతము కాదనీ అందువల్ల యీ విషయమై యీసమ్మేళన కర్తల్లో ప్రముఖులతో తాము చర్చించామనీ ఈ జాతీయ ముస్లిం సమ్మేళనము ఉద్దేశం సెక్యులర్ భావనను బలపరచడము దేశస్థుల సమైక్యతను సాధించడము అని యీచర్చలవల్ల తమకు తెలిసిందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మతపాతికత, ప్రత్యేకత వాదము అన్ని విధాలా నిరసింపవలసినదేనని జాతీయ ముస్లిం సమ్మేళన కర్తలు విశ్వసిస్తున్నారనీ అలాంటి విశ్వాసం ఉన్న వారినే యీ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్నారనీ శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో యీ జాతీయ ముస్లిం సమ్మేళనానికి కాంగ్రెసు హైకమాండు ఆమోదించిందని విలేఖరులకు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు సమ్మేళన కర్తలు పలువురు కాంగ్రెస్ వారు కావడమే ఒక కారణమని కూడా ఆయన అన్నారు. కాంగ్రెసు సంస్థ జాతీయ ముస్లింల సమ్మేళనం జరుపుతోనివ్వలేదనేమాట రాకుండా ఉండేందుకు కూడా అంగీకారం ఇవ్వడము జరిగిందనీ ఆయన తెలిపారు. ఏమైన జాతీయముస్లింలే సమావేశమై జాతీయ పరిరక్షణకు మార్గాల నాలోచించ దలుస్తుంటే తప్పేముంది అని ఆయన ప్రశ్నించారు.

అయితే కాంగ్రెసు సిక్కులు ఒక సమ్మేళనం ఏర్పాటు చేస్తామంటే ఏమంటారని ఒక విలేఖరి ప్రశ్నించగా ఆ విషయము రానివ్వండి. ఆలోచిద్దామని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నహాపనధాళ్ మఫ్ 3మీలు తామలూడ

కోర్టు ఫీజు రెమిషన్

హైద్రాబాదు, మే 19

1956వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ కోర్టుఫీజు, వ్యాజ్యముల మదింపుచట్టం నిబంధనల క్రింద సదరు చట్టం రెండవ షెడ్యూల్లు "ని 10(-కె-) నిబంధననుసరించి, విద్యార్థులు తమ సర్టిఫికెట్ల ధృవీకరణ కొరకు ఉన్నతోద్యోగులకు దాఖలు చేసుకునే దరఖాస్తులపై విధించవలసిన ఫీజుకు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రెమిషన్ ఇచ్చింది.

జాతీయ ముస్లిం సమ్మేళనం

హైకమాండు ఆమోదముద్ర

న్యూఢిల్లీ, మే 18

వచ్చేమాసములో జాతీయముస్లింల సమ్మేళనం జరపాలన్న అభిప్రాయానికి నేడు కాంగ్రెసు హైకమాండు ఆమోదముద్ర లభించింది.

ఈ జాతీయ ముస్లిం సమ్మేళనం విషయములో కాంగ్రెసు వాదులందు అభిప్రాయభేదాలు పొడమి యిదొక వివాదాస్పద విషయముగా తయారైంది. ఈ ఉదయము కాంగ్రెసు కార్యవర్గము గంటసేపు సమావేశము జరిపినప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి జాతీయ ముస్లిం ఉపాధ్యాయినులకు జూన్ 1 నుండి ఉద్యోగముల నుండి తొలగించుచున్నట్లు నోటీసులిచ్చినట్లు తెలిసినది. ఒక పాఠశాలలో ఆకస్మాత్తుగా ఒక్కపెట్టున ఇంతమంది ఉపాధ్యాయులను తొలగించడం ఎక్కడా నాయెరుకలో లేదు. ప్రిన్సిపాల్‌గారు ఉపాధ్యాయులకిచ్చిన నోటీసులలో "కిండర్ గార్టన్" శాఖ రద్దుకై నిశ్చయించినట్లు కొందరికి మరియేవో ఇతర శాఖలు రద్దుచేయనున్నట్లు మరికొందరికి, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించ నిశ్చయించినట్లు వేరొక కొందరికి తెలియజరచినారు. నాకు తెలిసినంతమట్టుకు ఈ పాఠశాలలోని కిండర్ గార్టన్ సెక్షన్‌లో దాదాపు 300 విద్యార్థులున్నారు. గత సంవత్సరాలలో ఇదే పాఠశాలలోని కిండర్ గార్టన్ సెక్షనులో తమ పిల్లలకు, స్థలాభావంవల్ల ప్రవేశం లభించనందున ఎందరో తలిదండ్రులకాశాభంగం కలిగిందికూడా.

ఉద్యోగాల నుండి తొలగింపబడనున్న పైఉపాధ్యాయులలో అత్యధిక సంఖ్యాకులు బ్రెయిసింగుపొంది, 2 మొదలుకొని 7 సంవత్సరాల సర్వీసుకలవారై ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఉపాధ్యాయులను ఒక్కపెట్టున ఉద్యోగాల నుండి తొలగించ నిర్ణయించడం ఏ మాత్రమూ ఉచితం కాక పోవడమేకాక ఈ నిర్ణయం సదుద్దేశంతో జరుగలేదని అనుమానించడానికి వీలున్నది. ప్రిన్సిపాల్ గారిచ్చిన నోటీసులలో పాలకవర్గ నిర్ణయాను సారం నోటీసు ఇవ్వబడ్డట్లు చెప్పబడినది. ఇది నిజమే అయితే ఇది వెనుక ముందు లాలోచించి చేసిన నిర్ణయం కాదని మనవి చేస్తున్నాను. పాఠశాల పాలకవర్గం ఉపాధ్యాయులను తొలగించాలనే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

ఉపాధ్యాయులకు జరుగనున్న ఈ అన్యాయాన్ని అరికట్టడానికి విద్యాశాఖ డైరెక్టరు, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లుగారు, తత్క్షణమే కలుగజేసికొని, వారికివ్వబడిన నోటీసుల అమలు జరుగకుండా ఉండేటట్లు చూడవలసిందని కోరుతున్నాను."

హార్డీకర్ బాగ్‌లో బాంబు ప్రేలుడు

శ్రీ ఇ. వి పద్మనాభన్‌కు గాయాలు

హైద్రాబాద్, మే 18

ఫ్లాష్ పబ్లికేషన్స్ సంపాదకుడు తెలంగాణా మహాసభ కార్యదర్శి ఇ. వి. పద్మనాభన్, నేటి ఉదయం 7 గంటలకు హార్డీకర్ బాగ్‌లోని తమ ఇంట నాటుబాంబు ప్రేలుడుకు గురై గాయాలతో ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడినాడు. ఈతనికి ఎవరో ఒక బాలుడు ఒక పాకెట్‌ను తెచ్చి ఇచ్చాడని అది తీసుకొని లోనికి వెళ్ళగా ప్రేలినదని చెప్పబడుతున్నది.

పోలీసు అధికారులకు శ్రీ పద్మనాభన్ చేసిన ఫిర్యాదులో 20 యేండ్లలోపు కుర్రవాడొకడు నిన్న వుదయం యింటికివచ్చి తనకుచక్కగా కాగితంలో కట్టబడిన బంగీ నొకదానిని యిచ్చాడన్నారు. దానిపై మేడపైవున్న అల్మారాలో వుంచినట్లున్ను అది తర్వాత ఆకస్మికంగా పెద్ద ధ్వనితో ప్రేలిందని, ప్రేలుడువల్ల గాయపడటం జరిగిందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కొద్దికాలంక్రితం ఒక ఆకాశరామన్న వుత్తరం వచ్చిందని దానిలో తనను యీనెల 22న చంపనున్నట్లు బెదిరించినట్లునూ యీ జాబు రెండువారాల క్రితం చేరిందని శ్రీ పద్మనాభన్ పోలీసులకు చెప్పారు. ఫ్లాష్ పబ్లికేషన్స్‌లో మంత్రులకు ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తులకు వ్యతిరేకంగా పద్మనాభన్ వ్రాస్తూ వుంటాని, ఆ కారణముగా ఆయనపై వేయబడ్డ పరువు నష్టం దావా కోర్టువిచారణలో వున్నదని తెలుస్తున్నది. గతంలో యీయనను కొందరు అజ్ఞాత వ్యక్తులు గాయపరచిన సందర్భం పాఠకులకు విదితమే.

పోలీసు అధికారులు యీ బాంబు ప్రేలుడు గురించి యెలాంటి వ్యాఖ్యానం చేయలేదని ఈ సంఘటనను గురించి వారు ప్రేలుడు విభాగమునకు చెందిన యినస్పెక్టరుకు నివేదించారని తలంచ బడుచున్నది. ప్రేలుడు ప్రమాదం గురించి పోలీసు అధికారులు కేసు రిజిష్టరు చేశారని ప్రేలుడు సంభవించిన గదికి పోలీసులు సీలు వేశారని చెప్పబడుచున్నది.

లావోస్‌లో తిరిగి తీవ్ర పోరాటం?

సహాధ్యక్ష రాజ్యాలకు వియన్‌టైన్ ప్రభుత్వ ఆక్షేపణ పత్రం

జెనీవా, మే 19

జెనీవాసమావేశ సహాధ్యక్షరాజ్యాలైన బ్రిటన్, రష్యాలకు వియన్‌టైన్ ప్రభుత్వ ప్రతినిధి వర్గం నిన్న ఒక ఆక్షేపణపత్రంఅందజేస్తూ లావోస్‌లో యుద్ధ విరమణ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు పేర్కొన్నది.

జియాంగ్ ఖువాంగ్ రాష్ట్రంలో విప్లవ పఠాలే యుద్ధ విరమణను ఉల్లంఘిస్తున్నట్లు వియన్‌టైన్ చుట్టూ ప్రదేశాల్లోకి పాథెట్ లావో దళాలు చొచ్చుకువచ్చినట్లు ఆరోపించబడుతున్నది. లువాంగ్ ప్రవాంగ్ ప్రాంతములో విప్లవ దళాలు సైనికుల్ని చేర్చుకుంటున్నాయని కూడా యీ ఆక్షేపణ పత్రంలో తెలుపబడింది.

యుద్ధవిరమణజరిగినతరువాతకూడా లావోస్‌లో తీవ్ర యుద్ధం సాగుతున్నట్లు జెనీవా సమావేశ రాజ్యాలకు తెలుపాల్సిందిగా వియన్‌టైన్ ప్రభుత్వ ప్రతినిధివర్గం బ్రిటన్ విదేశాంగ మంత్రి లార్డుహోంను కోరింది కూడా.

నిన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్కు సమావేశం జరుగుతుండగానే లేచి వెళ్ళిపోయి 50 నిమిషాల తరువాత తిరిగి వచ్చాడు. ఇందుకు కారణమేమిటో తెలియరాలేదు.

సమావేశంలో పాల్గొంటున్న పాథెట్ లావో ప్రతినిధివర్గ నాయకుడు పాల్ ఫాంపి వాంగ్‌విచ్ లావోస్ అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం కలుగజేసుకుంటున్నదని ఆరోపించాడు. పాథెట్ లావో సైన్యంలో పీట్మన్ (ఉత్తర వీట్నాంనుండి వచ్చిన కమ్యూనిస్టు దళాలు) దళాలులేవని ఆతడు తెలిపాడు.

జిల్లా అధికార్లచే ఆదర్శగ్రామ సందర్శన

మహబూబ్‌నగర్, మే 19

షాద్‌నగర్‌కు 12 మైళ్ళదూరంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఆదర్శగ్రామం రంగారెడ్డిగూడాను మహబూబ్‌నగర్ జిల్లా అధికారులు యీనెల 8న సందర్శించారు. ఈ అధికార్ల బృందానికి జిల్లా కలెక్టర్ ఖాజా మహబూబ్ హుస్సేన్, జిల్లాపరిషత్తు కార్యదర్శి వి. రాజేశ్వరరావు నాయకత్వం వహించారు.

ఈ గ్రామం సింగమ్మగూడా ఒకశివారు గ్రామం గా పేర్కొనబడుచున్నది. ఇక్కడి జనాభాలో చాలభాగం లంబాడీ సంఖ్య జాస్తియని, నూరేండ్లనాడు దీనిని పుల్లమాడ్డే అని పిలిచేవారని యీ ప్రాంతంలో 20 నుంచి 50 వరకు పూరిండ్లు వుండేవని చెప్పబడుచున్నది.

కలెక్టర్ మహబూబ్‌హుస్సేన్ గ్రామస్థుల నుద్దేశించి చేసిన ప్రసంగములో "ప్రతి కుటుంబానికి భూమి" అనే పథకం క్రింద యిక్కడ వున్న 229 కుటుంబాలకు భూమిని సమకూర్చే కార్యక్రమం ప్రారంభించబడిందన్నారు. ఈకుటుంబాలలో 114 వ్యవసాయదార్లవి. 28 కళాకారులవి 87 భూమిలేని వ్యవసాయ కూలీలవి అని చెప్పారు. ప్రతి కుటుంబం క్రమమైన పంథాలో మెరుగైన జీవితాన్ని గడిపే అవకాశాన్ని కల్పించడానికే యీ పథకం రూపొందించబడినదని అదే దీని లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ యింకామాట్లాడుతూ వ్యవసాయ కార్యక్రమంక్రింద యీ గ్రామానికి కేటాయించిన బంజరు, బీడు భూములలో 30 ఎకరాలు మాత్రము సాగులోకి తీసుకురావటం జరిగినదని దానివల్ల 25 కుటుంబాలకు లాభము చేకూరిందని చెప్పారు. ప్రస్తుతము యిక్కడ సాగుతున్న వ్యవసాయోత్పత్తికై చేసిన సహాయం మొదలయిన వాటిని గురించి యింకా యితరశాఖలు చేసిన సహకారం గురించి సమీక్షించారు. ప్రగతి పథకాల లక్ష్యాలను సాధించడానికి తోడ్పడవలసిందనిప్రజలకు విజ్ఞప్తిచేశారాయన.

చట్టోల్లంఘనకు జరిమానా

మహబూబ్‌నగర్‌లోని కమలేష్ క్లాత్‌స్టోర్ యజమాని తీర్థదాసువారపు సెలవు రోజున దుకాణాన్ని తెరచి తన సిబ్బందిచే పనిచేయించాడన్న ఆరోపణపై స్థానిక మొదటితరగతి మున్సిఫ్ మేజిస్ట్రేట్ అతనికి రూ. 30 లు జరిమానా విధించారు.

ఒ

అస్సాం కొండప్రాంత నాయకుల ప్రతినిధివర్గం

ఢిల్లీలో ప్రధానితో, హోం మంత్రితో చర్చలు

న్యూఢిల్లీ, మే 18

అస్సాం కొండ తెగల నాయకుల ప్రతినిధివర్గము ఒకటి నేడు కేంద్ర హోంమంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి రెండుగంటలసేపు చర్చించింది.

ఈ ప్రతినిధివర్గ నాయకుడు విలియంసన్ సాంగ్మా విలేఖరులతో మాట్లాడుతూ భాషా సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో స్పష్టమైన సూచనలేమీ తమకు అందక పోవడమువల్లనే కొండ ప్రాంతాల పరిపాలనకై ప్రధాని కావించిన సూచనలు అంగీకరించేందుకు తటపటాయించాల్సి వస్తున్నదన్నాడు.

నిన్నకూడా యీ ప్రతినిధివర్గము ప్రధాని నెహ్రూతోను హోంమంత్రి శ్రీ శాస్త్రితోను చర్చలను జరిపి ప్రత్యేక కొండప్రాంత రాష్ట్రానికి తాము కావించిన డిమాండుకు జవాబిస్తూ ప్రధాని కావించిన సూచనలు విపులముగా యీ సందర్భములో పరామర్శింపబడ్డట్లు ప్రతినిధివర్గ నాయకుడు పేర్కొన్నాడు. అస్సాంలో యీ ప్రాంత జిల్లా అధిపత్యముతో కూడిన భాషా సమస్యకు జవాబు దొరకడము లేదనీ ప్రధాని ప్రతిపాదనలలో కొండప్రాంతాల అభివృద్ధికి అవకాశాలు కనిపిస్తున్నాయనీ పేర్కొంటూ ఆతడు ప్రత్యేక కొండ ప్రాంతాల రాష్ట్రము కోసము యీ రెండు కారణాల వల్లనే కోరుతున్నామనీ ఒకటి అపరిష్కృతంగానే ఉన్నదని తెలిపాడు.

అయితేయీ చర్చల వల్ల మీరు నిరాశపడుతున్నారా అన్న ప్రశ్నకు సాంగ్మా ప్రధానీ, హోం మంత్రి కృషి చేస్తున్నప్పుడు నిరాశపడడము ఎందుకన్నాడు.

ఈ ప్రతినిధి వర్గము నేడు వెళ్ళిపోతున్నది. అస్సాం పర్యటన పై

నిజామాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ

నాయకునిగా శ్రీకె. వి. గంగాధర్ ఎన్నిక

నిజామాబాద్, మే 19

నిజామాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా శ్రీ కె. వి. గంగాధర్ ఎన్నికయినారు.

ఎ.పి.సి.సి. ప్రతినిధి శ్రీఎస్ ఆర్. వెంకటేశం అధ్యక్షతలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ ఎన్నికలు జరిగినవి. నిజామాబాద్ మున్సిపాల్టీకి ఇండిపెండెంట్లుగా ఎన్నికయిన ఖ. మొద్దీన్, డాక్టర్ అబ్దుల్లాఖాన్, ముమ్తాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కలుపుకొని నిజామాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బలం 32.

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి శ్రీ కె. వి. గంగాధర్ పేరును టి. నారాయణ ప్రతిపాదించగా హరినారాయణ బలపరచారు. పార్టీ నాయకత్వానికి గంగాధర్ గౌడ్ పేరును పోశెట్టి ప్రతిపాదించగా మల్లన్న బలపరచారు.

ఓటింగ్‌లో కె. వి. గంగాధర్‌కు 18, గౌడ్‌గారికి 14 ఓట్లు వచ్చినటుల తెలుస్తున్నది.

డిప్యూటీ లీడర్ స్థానానికి హరినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయినారు. విప్‌గా టి. నారాయణరావు కార్యవర్గ సభ్యులుగా కె. జనార్దన్ రెడ్డి ఖి ఎస్. వీరయ్య, ఖి, నరసింహులు మురళీధర్ అతల్ ఎన్నికయినారు. కార్యవర్గానికి మరో నల్గురు తర్వాత తీసుకోబడుతారు.

ఈ ఎన్నికలలో కె వి. గంగాధర్‌ను సిటిజన్స్ కమిటీ గంగాధర్ గౌడ్‌ను జనతా కాలగ్రెస్ బలపరచింది.

(మా. వి.)

నెహ్రూ ఆదివారమునాడు మిల్లాంగ్ వచ్చినప్పుడు అఖిలపక్ష కార్యాచరణ సమితివారు చర్చలు జరుపుతారు.

ఇండియాలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు

అమెరికన్ వృక్షశాస్త్రవేత్త అభిప్రాయాలు

మద్రాసు, మే 19

"ఒక యూనివర్సిటీలో ఎటువంటి బోధనా కార్యక్రమం ఉన్నదో తెల్సుకోవాలంటే అధ్యాపకులకంటే విద్యార్థులతో దాని సంగతి చర్చించటం ఉపయోగం" అని ఉత్తర కెరొలైనా యూనివర్సిటీలో జాటనీ (వృక్షశాస్త్రం) ప్రొఫెసర్, డాక్టర్ జాన్ ఎన్. కౌచ్ అన్నాడు. ఇండియా యూనివర్సిటీలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు మంచిచెడ్డల గురించి ఆయన ప్రస్తుతం తొమ్మిది వారాల పాటు పరిశీలన జరుపుతున్నారు. శ్రీ కౌచ్‌కి జాటనీ బోధనలో 35 ఏళ్ళ అనుభవం ఉన్నది యూనివర్సిటి గ్రాంట్సు కమిషన్ (ఇండియా) ఆహ్వానంపై డాక్టర్ కౌచ్ ఈ పరిశీలన జరుపడానికి వచ్చారు. ఈ సందర్భంలో ఆయన ఈ శాస్త్రంలో పాఠ్యక్రమం బోధన, పరిశోధనల గురించి ఉపన్యాసాలు, సలహాలు యిస్తారు. ఈయన పర్యటనకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం తన పీట్‌లోన్ ఫండ్ (గోధుమ ఋణనిధి) ద్వారా భరిస్తున్నది.

జాటనీ లోతించే ముఖ్య కేంద్రాలలో చివరిమజిలీకి వచ్చిన డాక్టర్ కౌచ్ ఇప్పటికే ఢిల్లీ, చండీగఢ్, కలకత్తా, అలహాబాద్, జోధ్‌పూర్, బొంబాయి పూనా నగరాలు వెళ్ళి వచ్చారు. ఆయన ఒకవారం మద్రాస్‌లో ఉండి, అనంతరం హైదరాబాదు, బెంగుళూరు, డెహ్రాడూన్ కేంద్రాలు చూచినమీదట తన అనుభవాలను, అభిప్రాయాలను యూనివర్సిటి గ్రాంట్సు కమిషన్‌కి నివేదిస్తారు.

డాక్టర్ కౌచ్ మద్రాసులో పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులను విడివిడిగా కలుసుకొని మాట్లాడారు. వైస్ ఛాన్సెలర్‌నీ, అధ్యాపకులను కలుసుకొన్నారు. మద్రాసు యూనివర్సిటి జాటనీశాఖ అధ్యక్షులు డాక్టర్ టి. ఎస్. సదాశివన్‌తో మాట్లాడారు.

"జాటనీశాస్త్రంలో ఈదేశములో కెల్లా రెండు కేంద్రాలలో ఉత్తమ కృషి జరుగుతున్నది. అందులో మద్రాసు ఒకటి. ఈ రెండు కేంద్రాలువ్రపంచంలో మరిదేనికంటెనూ తీసిపోవు" అని కౌచ్ అభిప్రాయం వెల్లడించాడు దేశంలోనే ఉత్తరంగంలో శిక్షణపొందినవారిని తాను చూచానని వారు బోధన, పరిశోధన రంగాలలో బాగా నాటుకుపోయారని హార్వర్డు, కేంబ్రిడ్జి యూనివర్సిటీల వారికి వీరు సదీటుగా ఉన్నారని శ్రీ కౌచ్ అన్నాడు.

ఇండియా విద్యావిధానం పరిపక్వదశకు వస్తున్న సూచనలు కనపడుతున్నవనీ అయితే యింకా కొన్ని లోపాలు లేకపోలేదనీ, ప్రభుత్వము గనుక బాగా పెట్టుబడి పెట్టటానికి ముందుకువస్తే అగ్రశ్రేణిని అందుకొనటంలో సందేహంలేదనీ ఆయనన్నాడు కలకత్తా, పూనా, పంజాబు, మద్రాస్ యూనివర్సిటీల నూతన భవన నిర్మాణాలనుబట్టి వసతులు పెరుగుతున్నట్టు తెలుస్తున్నదన్నాడు.

పోస్టుగ్రాడ్యుయేటు శాఖల్లో పరిశోధన కార్యక్రమాలను కొనసాగించవలసిన అవసరాన్ని డాక్టర్ కౌచ్ నొక్కిచెప్పాడు. ఈ శాస్త్ర శాఖలకు సిబ్బందిని కూర్చుటం ఏ దేశములోనయినా సులువయిన పనేమీ కాదన్నారు. ప్రభుత్వం ఏర్పరిచే జాతీయ ప్రొఫెసర్ షిప్పులు ఎక్కువ చేయటం మంచిదని అని కౌచ్ సూచించాడు.

దోమల నిర్మూలనకయి పరిశోధన

డాక్టర్ కౌచ్ యు. జి సి.కోసం ఈ పరిశీలన జరపటంతోపాటు, ఇండియాలో ఉండగా దోమల నిర్మూలన గురించి తన పరిశోధన కొనసాగించారు. ఈ కృషి ఈయన 1948 నుంచి సాగిస్తున్నారు. ఈ సందర్భంలో ఈయన బెంగుళూరులో డాక్టర్ ఎం. ఒ. టి. అయ్యంగార్‌ను కలుసుకోవాలనుకుంటున్నాడు. (డాక్టర్ అయ్యంగార్ యిదివరలో ఇండియన్ ట్రాపికల్ మెడిసన్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేసి ఉన్నారు).

వీరిద్దరూ ఒక గణనీయమయిన పరిశోధనజరపి కాళ్లో మోమైన్ అనే జీవిని కనుగొన్నారు ఇది దోమ శరీరంలో మాత్రమే జీవించ గలుగుతుంది. ఇది పోకిన వెంటనే దోమ చస్తుంది. డి డి టి.వంటి క్రిమిఘ్నులు పనిచేయటంతగ్గుతున్న కొద్దీ యిటువంటి జీవశాస్త్రపు విరుగుళ్ళు చాల అవసరం మలేరియా, పైలేరియా వ్యాధులనిర్మూలనకృషికి ఇది చాలముఖ్యం.

పూజ్యకర పాత్రజీ స్వామి వారి ఉపన్యాస సభ సనాతన ధర్మ ప్రచారిణీసభ ఆధ్వర్యాన 19వ తేదీ సాయంత్రం 7-30లకు సికింద్రాబాదు లాలాగూడాలోగల మున్నాలాల్ సంస్కృత పాఠశాల ప్రదేశంలో జరిగినది.

హైదరాబాదు జిల్లాలో ప్రగతి

జిల్లాపరిషత్తు చర్చ

హైదరాబాద్, మే 19

హైదరాబాదుజిల్లా పరిషత్తు సాధారణ సమావేశము అధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతన జిల్లాపరిషత్తు కార్యాలయములో మే 17న జరిగింది.

సభ్యులతోపాటు రాష్ట్రోపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, కేంద్ర ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, రాష్ట్ర సాంఘిక సంక్షేమమంత్రిణి శ్రీమతి మాసూమా బేగం సమావేశానికి హాజరయ్యారు.

ప్రస్తుతము రాష్ట్రములో పరిశీలనార్థము వర్యటిస్తున్న నీలోఖేరీవికాస శిక్షణ కేంద్రముప్రిన్సిపాల్ శ్రీడబ్ల్యు. హెచ్. భట్ కూడా హాజరై సమావేశము జరిగేతీరును అవలోకించారు.

ప్రారంభములో, పరిషత్తు మాజీ సభ్యుడైన పద్మభూషణ్ జైన్‌యార్ జంగ్ బహదూర్ మరణానికి సంతాపాన్ని వ్యక్తపరచి, రెండు నిమిషాల మౌనము ఆచరించటము జరిగింది

పరిషత్తులో కొత్తగా సభ్యులైన శ్రీ అక్బర్ అలిఖాన్, ఎం. పి. శ్రీ హెచ్. కె. చెర్వాని, ఎం. ఎల్. సి: మేడ్చల్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటరామరెడ్డి ప్రమాణ స్వీకారము చేశారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు జిల్లాలో 1930-61 సంవత్సరాన వివిధ అభివృద్ధిశాఖలు సాధించిన అభివృద్ధిని పరిషత్తు సమీక్షించి, మొత్తముమీద సంతృప్తికరముగావున్నట్టు భావించారు. కురదలా పథకాలకు తప్ప గ్రామీణ విద్యుతాన్యక్రమము క్రింద 1961-62 లో కొత్తగా ఏమాత్రము కేటాయించలేదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సభకు ఎరుక పరచారు. హైదరాబాదుజిల్లా అసలే వెనుకబడిన ప్రాంతము అయినందునను, అదిగాక యీజిల్లాలో ఎక్కువ భాగము హుస్సేన్ సాగర్, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ల జలాకర్షణ ప్రాంతం క్రింద వున్నందువల్లనూ, తగిన మొత్తాలు మంజూరు చేయుమని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించబడింది 1960-61 సం॥ కి యీపథకానికి మంజూరు చేసిన మొత్తాలనుకూడా త్వరగా అందజేయవలసిందని కూడా కోరటమైంది.

ఈ సంవత్సరమునుంచి చిన్న నీటిపారుదల కార్యక్రమము నిర్వహణ రెవిన్యూశాఖనుంచి జిల్లాపరిషత్తులకు అప్పగించబడినందున, అవిషయాన్ని గూర్చి సవివరముగా చర్చించారు విడివిడిగా ఏ పథకానికాపథకము శీఘ్రముగా అమలు జరపాలంటే, ప్రస్తుతము ఆచరిస్తున్న మంజూరు పద్ధతిని సూక్ష్మీకరించడము అవసరమని భావించి, మంజూరుకు జిల్లాపరిషత్తు ప్రతిపాదనకి అడిగేదానికంటే, చట్టములో చేర్చిన అధికారాలమేరకు సమితుల స్థాయిల్లోనే విడిపథకాలు మంజూరు చేసుకునే విధంగా ఉత్తర్వులు సవరించుమని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

హైదరాబాదుజిల్లాకలెక్టరుజిల్లాలో ఆహారపరిస్థితిని గురించి వివరించుతూ, పరిస్థితిని మెరుగు పరచడానికి తగిన చర్యలు తీసుకోబడుతున్నాయనీ, ఈ మధ్య ఇబ్రహీంపట్నం, హైదరాబాదు డమర తాలూకాలలో సంభవించిన గాలిదుమారాలకు గురైనబాధితులకు సహాయం అందించబడిందనీ చెప్పారు. చిన్న మొత్తాల పొదుపు వసూళ్ళు ఆశాజనకముగా వున్నాయనీ, సభ్యులంతా ఉద్యమాన్ని విస్తృత పరచడానికితోడ్పడాలనీ కలెక్టరుఅన్నారు 1960-61 సంవత్సరానికి ఒకకోటి రూపాయలు వసూలు చేయాలని లక్ష్యమేర్పరుచుకుంటే రు. 71 లక్షలు వసూలయ్యాయి. మే 15వరకు చేసిన మదుపు సుమారు రు. 9 లక్షలు.

మోతీలాల్ నెహ్రూ శతవార్షిక జయంతి

ఉత్సవసంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 9

పండిత మోతీలాల్ నెహ్రూ శతవార్షిక జయంత్యుత్సవ సంఘము అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య దిగువ విధముగా విజ్ఞప్తి చేస్తున్నారు:-

"భారత స్వాతంత్ర్య సమరములో అద్వితీయమైనపాత్రవహించిన నాయకాగ్రగణ్యుడుపండిత మోతీలాల్ శతవార్షిక జయంత్యుత్సవాలను సముచిత రీతిన జరపడానికి విరాళాల సేకరణలోనూ, ఉత్సవ కార్యక్రమాల నిర్వహణలోను తోడ్పడిన మిత్రులందరికీ నాపక్షాన, ఉత్సవ సంఘము పక్షాన హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెలాఖరు వరకు విరాళాల సేకరణ ముగించదలిచాము కాబట్టి ఈపనిలో ఇప్పటివరకూ నిమగ్నులై వున్న వారందరూ విరాళాల మొత్తాలనూ, రశీదు పుస్తకాలను ఈసంఘం కోశాధిపతి అయిన రాజా పన్నాలాల్ పిట్టీ (సుల్తాన్ బజారు, హైద్రాబాదు)గారికి ఈనెల 25వ తేదీలోగా అందజేయాలని కోరుచున్నాను."



హైద్రాబాదు-ఎ

ఆదివారం, మే 21

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 "అమరవాణి" 7-30 మల్లికార్జున్ మన్సూర్: ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్స్‌ట్యూన్స్. 8-35 సుబద్ధసంగీత్ 8-45 పిల్లలకు పాటలు, 9-0 "బ్రోచేవారెవరయ్య" 9 30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి 1-45 విరామ సంగీతం, 1-50 తెలుగు వా., 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల విహారం, 3-00 అయ్యప్ప సంగీత రూపకం, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" పాటల శేషమ్మ, సంగీత రూపకం రచన: పి. విశ్వనాథం, 7-00 తెలుగు వా., 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 సంగీత రూపకము, (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 నిఖిల్ బెనర్జీ: సితార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రస్తుత విశేషము, (ఆంగ్లం) 9-45మల్లికార్జున్ మన్సూర్: హిందూస్థానీ గాత్రసంగీతం, [అహూతుల సమక్షంలో] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 టి. జి. పద్మనాభన్, 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 (499) కిలోసై)

సా॥ 6-0) హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 టి. జి. పద్మనాభన్, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలక్షణం: పొరాష్ట్రి ఉదాహార సాహ్మక ప్రసంగం విజయమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: ప్రయాగ రంగదాసు కీర్తనలు, 7-00 తెలుగు వా., 7-15 అమరవాణి సాంస్కృతిక కార్యక్రమము, 7-30 త్యాగరాజ కృతిసమామ్నాయం: నేదునూరికృష్ణమూర్తి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా., 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చీరాల వెంకటేశ్వర్లు 1-00 ఎ కణ్ణన్, 1-30 లలిత సంగీతం 1-50 తెలుగు వా., 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

3-00 అయ్యప్ప, సంగీతరూపకము, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబు, 7-45 లలిత సంగీతం: కె. ఎస్. వీరరాఘవన్, 8-00 చిలకా చతుష్టయం, 9-00 అం-వా., 9-15 లలిత సంగీతం: ఆర్. కనకవల్లి, 9-30 ఢిల్లీనుండి లలే, 9.45 శాస్త్రీయ సంగీతం, 10-00 చీరాల వెంకటేశ్వర్లు, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

నదీజలాల ఉపయోగం

ఇంజనీరింగ్ సూత్రాలు సాంకేతిక విలువలు పరిశీలింపబడుతాయని గుల్హాతి

హైదరాబాదు, మే 19

కృష్ణా గోదావరి నదీజలాల వివాదముపై భారత ప్రభుత్వం నియమించిన కమిషన్ ఛెయిర్‌మన్ గుల్హాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనములో పాకిస్తాన్‌తో చేసుకోబడిన సింధు నదీజలాల ఒప్పందాన్ని గూర్చి మాట్లాడుతూ నదుల ఉపయోగాన్ని నిర్ధారించేప్పుడు ఇంజనీరింగ్ సూత్రాలు సాంకేతిక విలువలు విచారింపబడుతాయని దేశం మొత్తం ప్రజల సంక్షేమము ఉత్పత్తి పెంచేపు ధ్యేయంగానే నిర్ణయాలు తీసుకోబడగలవని తెలిపారు.

కాంగ్రెసులోని విచ్ఛిన్నకర శక్తులు

వచ్చే ఎన్నికలలో ప్రోత్సహింపబడవు

న్యూఢిల్లీ, మే 19

కాంగ్రెసు సంస్థలో పొరుపులు, విభేదాలను ప్రోత్సహించే కాంగ్రెసు వాదులకు వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెసు టికెట్లు ఇవ్వబడవని కాంగ్రెసు హైకమాండ్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీ వచ్చే జనరల్ ఎన్నికలకై కాంగ్రెస్ అభ్యర్థుల యోగ్యతా యోగ్యతల పరిశీలించగలదు. కావున ఆ సందర్భములో ఇట్టి కాంగ్రెసు వాదులపై తగురీతిగా చర్యతీసుకోబడగలదు.

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మే 20న ఉదయం 8 గంటలకు బయలుదేరి నల్గొండ వెడతారు. రామన్నపేట, భువనగిరికూడ పర్యటించి ఆరోజే రాత్రి 10 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు. మరల 27వ తేదీ ఉదయం 8 గంటలకు బయలుదేరి మెదక్‌జిల్లా నర్సాపూర్ వెడతారు. అక్కడనుంచి దౌలతాబాదు కూడా పర్యటించి ఆరాత్రే 8-30 గంటలకు నగరానికి తిరిగి వస్తారు.

యూనియన్ నిర్మాణాలు, గృహవసతి, సరఫరా శాఖల మంత్రి డా॥ బెజవాడగోపాలరెడ్డి మే20వ తేదీ ఉదయం 8-42 గంటలకుగ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుంచి నెల్లూరుకు చేరుకుంటారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

---

6 వ సంయుక్త వారం!

ఎస్. ముఖర్జీ మర్పించు:

హం హిందుస్తానీ

(ఈస్ట్‌మన్ కలర్)

తా: సునిల్ దత్, ఆషాపారెఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ.

దర్శకత్వం: రాంముఖర్జీ. సంగీతం: ఉషాఖన్నా.

దీపక్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్
ఆటలు: 3-0, 6-15, 9-30.

చిత్రకళాపిక్చర్స్‌రిలీజ్.
(Trupix)

---

10 వ సంయుక్త వారము!

కుటుంబములకు ఉత్తమ చిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, డేవిడ్.

దర్శకత్వం: టి. ప్రకాశ్ రావు
సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ - హైద్రాబాద్.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
నేడు 3 ఆటలు:
3-00, 6-15 మరియు 9-30

4 వ వారం. రమేష్ నిజామాబాద్.
3వ వారం. రీగల్ లాతూర్.

ప్రకాశ్‌పిక్చర్స్ విడుదల.
(Tru pix)

టెండర్ ప్రకటన

నాగార్జున సాగర్ ఎడమ కాలువ, ఆంధ్ర ప్రదేశ్

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సంబంధించిన యీ క్రింద పేర్కొన్న పనులకై రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి, ఇంజనీరింగ్ సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి వివరాలు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు, ప్లానులు మొదలైన వాటిని మిర్యాలగూడెంలోని నాగార్జునసాగర్ ఎడమకాలువ సర్కిల్ పబ్లిక్ వర్క్సుశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయమునుండి కాలువపనికి సెట్టు ఒక్కంటికి అమ్ముకపువన్నుతోనవో రూ. 8-16 న. పై బ్యాంకు డ్రాఫ్టు, పేఅండ్ అకౌంట్సు ఆఫీసర్ నెం. 2. విజయపురి (ఉత్తరము)నకు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి 1-6-1961 తేది తరువాత కార్యాలయము పనిచేయు దినములలో ఉదయము 11 గం. నుండి సాయంత్రము 4-30 గం. వరకు పొందవచ్చును.

టెండరు పత్రాలను కోరుతూవచ్చే దరఖాస్తులు పై కార్యాలయానికి 25-5-61 లోగా బ్యాంకు డ్రాఫ్టుతోనవో చేరవలెను. టెండర్లు 9-6-1961 న. తేదీ సా. 3 గం. వరకు స్వీకరించబడి, అదే దినము సాయంత్రము 4-00 గం. లకు తెరువబడును.

వ. నెం	పని వివరము	పని పూర్తి కావలసిన గడువు.	బయానా ధనము.	సెక్యూరిటీ డిపాజిటు అగ్రిమెంట్ బాండుపై సంతకము చేయునపుడు దాఖలు చేయవలసిన ధనము.
1.	2.	3.	4.	5.
1.	మట్టిపని మైలు 50/0-51/0	24 నెలలు	రూ. 12,225/-	రూ. 12 225/-

టెండర్లు పంపువారు యీ క్రింద తెలిపిన పత్రాలు దాఖలు చేయగోరుచున్నాము:-

1. ఇన్‌కం టాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్.
2. టెండరరువద్ద పనిచేస్తున్న యంత్ర పరికరాల జాబితా.
3. టెండరరు ఇదివరలో పూర్తిచేసిన పనులు, వాటి గడువు, మొత్తము విలువ.
4. టెండరరువద్ద పనిచేస్తున్న సాంకేతిక సిబ్బంది జాబితా.

టెండరు కొరకు చెల్లించినసొమ్ము వాపసు ఇవ్వబడదు.

(సం.)

సూపరింటెండింగ్ ఇంజనీర్, నాగార్జున సాగర్
ఎడమ కాలువ, మిర్యాలగూడెం, నల్లగొండ జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

దినిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

టెండర్ నోటీసు

1961-62 సంవత్సరమునకు కావలసిన ప్రింటింగ్ వస్తువుల సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు నిబంధనలు, నమూనా ప్రింటింగ్ ఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసువేళలలో పొందవచ్చును. టెండరువెంట కోరబడిన డిపాజిట్ పైకము రు. 250/- నగదు కాని లేక ఏదయిన మామూలు బ్యాంకులవేర్ "గుడ్‌ఫర్ పేమెంట్" అని సర్టిఫై చేసిన చెక్కులద్వారా మా అకౌంట్స్ డిపార్టుమెంటులో చెల్లించి రసీదు పొంది అట్టిదానిని టెండరువెంట జతపరుచవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంతభాగము గాని అంగీకరించుట నిరాకరించుటకు మేము హక్కుగలిగియున్నాము.

టెండర్లు 29-5-61 సా॥ 3-0 గం॥ వరకు మాకు అందజేయవలెను.

ఫతేమైదాన్ రోడ్,
హైద్రాబాద్-(ఆం. ప్ర.) పర్చేజ్ డిపార్టుమెంట్

నేటి రాత్రి నేటి రాత్రి

కె. ఆర్. ఫిలిమ్స్ వారి

సపన్ సుహానే

తా॥ గీతాబాలి, బాల్ రాజ్ సహాని, కామినీకదమ్, కె. ఎన్. సింగ్, రామ్‌మోహన్, హెలెన్, భగవాన్.

దర్శకత్వం:- కిదార్ కపూర్. సంగీతం:- ఎస్. చౌదరి.

ప్రభాత్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) —ద్వారకా పిక్చర్స్ రిలీజ్.

విజయవంతమైన 6 వ సంయుక్త వారం

డి. బి. ఎన్స్

పెండ్లి పిలుపు

తా॥ ఎన్.టి. రామారావు, దేవిక, గిరిజ, రేలంగి, సి. ఎస్. ఆర్.

అశోక్ హైద్రాబాద్. — చిత్రా సికింద్రాబాద్. — లక్ష్మి వరంగల్.

నేడు 3 ఆటలు: 2 30, 6-0 మరియు 9-30
రేపటి నుండి: వెంకటలక్ష్మి- ఖమ్మం

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

---

4 వ సంయుక్త వారం!

మహత్తర పౌరాణిక చిత్రం

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

సతీసులోచన

(ఇంద్రజిత్)

అంజలిదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి. చలం

సాగర్ అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
3 ఆటలు: 3-0, 6-15, 9-30.

మరియు రామా- వరంగల్.

(Trupix) —విజయ విడుదల.

దినిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.,

పోస్టు బాక్స్ నెం. 117, ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్.

టెండరు నోటీసు

ఒకే మొత్తములో వివిధ సైజులలోనున్న పాత గోనె సంచులను కొనుటకుగాను 1961 సం॥ మే 30 వ తేది సా॥ 3-00 గం॥ వరకు సీల్డు టెండర్లు యీ క్రింద సంతకముచేసిన వారిచే అంగీకరింపబడును. వీటిని షక్కర్‌నగర్ యందు గల మా ఫ్యాక్టరీవద్ద "ఉన్నది ఉన్నట్లు" పద్ధతిన తనిఖీ చేయవచ్చును. టెండరుదార్లు తరగతులుగా యేర్పరిచే అధికారము తీసుకొనకుండా టెండర్లను మొత్తము భాగమునకు పంపవలెను.

టెండర్లతో ఎర్నెస్టు పైకముక్రింద రు. 50/- నగదు జమకట్టిన రసీదుగాని లేక ఏ షెడ్యూల్డుబ్యాంకుచే "చెల్లించుటకు యోగ్యమైనదని" సర్టిఫైచేయబడిన చెక్కునుగాని పంపవలెను. ఈ క్రింద సంతకము చేసిన వారికి ఏ టెండరునుగాని కారణములు చెప్పకుండా అంగీకరించుట లేక నిరాకరించే అధికారము ఉన్నది.

సం॥

సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్.



MEI OIL IMMERSED

AUTO TRANSFORMER STARTERS

Type 'ATS' for Squirrel Cage Motors upto 100 H.P.

Sales & Service: I.A.E.C. (HYD) LIMITED

GUNFOUNDRY, HYDERABAD-A. P.

Branch At 5-1-38, Rashtrapathi Road, Secunderabad

Associated Offices:

Bombay, Madras, Calcutta, Bangalore & New Delhi

[Saba.]

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండర్ నోటీసు

నెం. 6/T. P 3/61-62 తేది. 10-5-1961

దిగువ నుదాహరించిన పనుల నిర్వహించుటకు గాను, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర ప్రభుత్వము లేక వ్యక్తిగత ప్రభుత్వములోనైన రిజిస్టరయిన (ఎ లేక బి) తరగతి కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పెషల్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్, విజయపురి సౌత్, మిర్యాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌కు 31-5-1961 సాయంత్రం 4-0 గం॥ వరకు అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-15 గం॥ తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాక్యుమెంట్లు సెట్టుకు రు. 2-04 చెల్లించేయెడల 18-5-61 నుండి 30-5-1961 వరకు పై వారి కార్యాలయములో ఆఫీసువేళలయందు పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	చెల్లించవలసిన డిపాజిట్	పూర్తి చేయవలసిన గడువు	కంట్రాక్టు స్వరూపము
		పైకం		
1.	నాగార్జున కొండ మ్యూజియం భాయమైన స్టాఫ్‌కు కుడివైపు క్వార్టర్లు నిర్మించుట.	రు. 890/-	4 మాసములు	లమ్సం

ప్రకటన

మెసర్స్: రైతు & కంపెనీ

నింబోలిఅడ్డ, రైల్వే బ్రిడ్జి సమీపమున, హైద్రాబాద్ వారిని, హైద్రాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో మా యు. ఎస్. ఎస్. ఆర్. (రష్యన్) ట్రాక్టర్లు మరియు ఇతర వ్యవసాయ పనిముట్ల అమ్మకమునకు సబ్-డీలర్లుగా నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

నవభారత్ అగ్రికల్చరల్ & కమర్షియల్ కార్పొరేషన్

యు. ఎస్. ఎస్. ఆర్. ట్రాక్టర్లకు

ఆంధ్ర ప్రదేశ్ లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

గూడవల్లి వారి వీధి: విజయవాడ-2.

గ్రామ్స్: అగ్రికల్చ్ ఫోన్: 1199

K. P. C.

విజయవంతమైన 10 వ వారం

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: వినారాయ్, ఆపాపరేశ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Bahar)

Edited Printed and publtished by N-NarothamReddy M-A- for the Golkonda Publicaions Ltd at the Golkonda printing press Hyderabad A- p-

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మే 19

(క్వింటల్ ధరలు)

వైటల్ అంటె 100 కిలో గ్రాములు	
గులకుర్లు బియ్యం	58-00 61-00
నెల్లూరు ,,	60-00 62-00
,, 19 నెంబర్లు	58-00 62-00
దొడ్డు బియ్యం	58-00 55-50
గర్కలు	52-00 55-00
నానకరాంలు	58-00 61-50
బంగారు తీగెలు	64-00 70-00
గొట్టె బియ్యం	50-00 52-00
24 నెంబర్లు	64-00 65-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 68-50
కొత్త సాంబర్లు	65-00 72-00
పాతసాంబర్లు	78-50 74-00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చ జొన్నలు	88-00 84-50
చట్ట జొన్నలు	29-00 86-00
తెల్ల జొన్నలు	38-00 41-00
పసుపు	85-00 98-00
కందులు పెద్దవి	44-00 45-00
కందులు చిన్నవి	4-00 41-50
మినుములు	56-00 60-00
సెనగలు	48-00 46-50
పెసలు	52-00 57-00
వులవలు	88-00 84-00
బెల్లం	28-00 35-00
మిరపకాయలు	105-00 200-00
చింతపండు	60-00 88-00
వుల్లిగడ్డ	9-00 11-00
యెల్లిగడ్డ	50-00 71-00
తెల్ల నువ్వులు	185-00 155-00
ఆముదాలు	68-00 68-50
దనియాలు	84-00 95-00
కుసుమలు	49-00 54-00
యిలాతిపప్పు పెద్దది	115-00 117-00
యిలాతిపప్పు సం॥కి	86-00 90-00
బన్‌సిగోధుమలు	58-00 57-00
శర్‌బతి గోధుమలు	44-00 50-00
పత్తిగింజలు	33-00 36-00
కందిపప్పు పెద్దది	57-00 58-00
కందిపప్పు చిన్నది	52-00 58-00
సెనగపప్పు	52-00 57-00
మినుపప్పు	56-00 57-00
పెసరపప్పు	75-00 77-00
పల్కునూనె 10 కిలో	22-00 22-04
కల్నిపిండి	24-25 24-50
అనుములు	38-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోగలము.

వియన్నా సమావేశ కార్యక్రమం

వియన్నా, మే 19

వియన్నాలో అమెరికా అధ్యక్షుడు కెన్నడీ, రష్యా ప్రధాని కృశ్చేవ్‌ల అగ్రనాయక సమావేశం జరిగే సందర్భంగా కార్యక్రమం చేరినట్లు ఆస్ట్రియా అధికారులు గత రాత్రి తెలిపారు.

జూన్ 2 వ తేదీ శుక్రవారం సాయంత్రంగాని జూన్ 3 వ తేదీ ఉదయంగాని కెన్నడీ వియన్నా చేరుతాడు కృశ్చేవ్ 3 వ తేదీ ఉదయం వస్తాడు. జూన్ 3, 4 తేదీల్లో అగ్రనాయకులిరువురూ చర్చలు జరుపుకుంటారు; జూన్ 5 న వెళ్ళిపోతారు.

సంగారెడ్డి మున్సిపల్ వేలం

ఉత్తర్వుపై కలెక్టర్ స్టే ఆర్డరు

సంగారెడ్డి, మే 19

సంగారెడ్డి అరవార్డు హనుమాను మందిరము వెనుకనుండు తులసి బాగు విషయమున సరియైన పరిష్కారము కోర్టులో జరుగగా అందుకు వ్యతిరేకంగా తులసిబాగు విషయమున దురాక్రమణ జరుగుచునే యున్నదని తెలుస్తున్నది. మందిరము వెనుక చల్లని నీడ నిచ్చు మట్టిచెట్టును కొట్టివేయాలని కొందరు దరఖాస్తును పంపుకొనగా చెట్టును వేలము జరుపుటకు గాను నిర్ణయిస్తూ మున్సిపల్ ప్రకటన ఒకటి మందిరమునకు అంటించబడినది. ఈ వేలము ప్రకటనలో మందిరము ముందు మట్టిచెట్టు అని వ్రాయుట 15 వ తేదీ వేలము అనునది మరుదినము 18 వ తేదీ అని దిద్దుట పొటు పర్దు తేదియందే ప్రసిడెంటుగారిసైను ఉండక పదిదినములకు పిమ్మట నాల్గవ తేది ప్రసిడెంటుగారి ముద్రతో నిసంతకముండుట యెగ్జిక్యూటివ్ ఆఫీసరు ముద్ర ఒక్కటి మాత్రమే పత్రముపై కనబడుట కొన్ని సందేహాలకు తావిచ్చినదని అనుకున్నారు. వెంటనే కలెక్టరుకు ఒక విజ్ఞాపన పత్రము సమర్పించుకొని విన్నవించుకోబడింది. కలెక్టరు చెట్టును కొట్టగూడదని సైఅర్డరు ముస్సిపలు కమిటికి పంపిరి. ఒక ప్రతి ప్రభుత్వ దేవాలయ కమిటి గూడ పంపబడినది. దేవాలయపు చెట్టును వేలము వేసి కొట్టుటకు ఉత్తర్వును మున్సిపలు ఆఫీసువారు ఉపసంహరించుకొనిరి.

రైళ్లు వేళకు నడిచే యోగం ఉన్నదా?

త్వరలో మళ్లీ రైళ్ళ సమయాలు మార్చే ఆలోచనఉన్నట్లు వినికిడి

(మా విలేఖరి)

విజయవాడ, మే 19

విజయవాడ రైల్వేలకు పెద్ద కూడలి. ప్రతి నిత్యం 50వేల మంది ప్రయాణీకులు ఈ స్టేషను మీదుగా ప్రయాణాలను కొనసాగిస్తూంటారు. అయితే వాళ్ళు వేళప్రకారం, అనుకున్నప్రకారం తమతమ గమ్యాలు చేరుకుంటారా అంటే అది మాత్రము ఎప్పుడూ లేదు. విజయవాడ నుంచి ఏ ఊరు పోదామనుకున్నా మీకుబండి ప్లాటుఫారంమీద సిద్ధముగా ఉంటుంది లేకపోతే త్వరలోవస్తుందనిఅనౌన్సర్లు చెప్పడం మీరు వినడం జరుగుతూంటుంది. విజయవాడ స్టేషన్ లో ఎప్పుడూ ఎక్కడో ఒకచోట రైల్వే వారు మరమ్మతుపనులు కొనసాగిస్తూనే వుంటారు. ప్రయాణీకులకు సౌకర్యాలను కలిగించాలనే వారిశాపత్రియానికి అదిఎల్లప్పుడూ నిదర్శనం.

పోతే ఫ్రియల్ నెలనుంచి బండ్ల వేళలను మార్చింది రైల్వేపాలకవర్గం సెంట్రల్ రైల్వే దక్షిణ రైల్వేలకు పొంతన వుండకపోవడంవల్ల ఈ రైలు వేళలు ప్రయాణీకులకు సౌకర్యము లేకుండా పోయినయి. ఈవిషయంలో తమపార్టీకు పంపడానికి వీలులేక పోవడంకూడా ఒక కారణముగా విజయవాడ దినపత్రికలు అనేకసార్లు ఒక ఉద్యమరూపంలో తీవ్ర నిరసనను ప్రకటించివాయి. కాని రైలుకెపానిటీ, నిర్ణీతవేళలకు రైళ్ళు నడపాలనే కారణముగా ఈవేళలను వారు నిర్ణయించి అమలుజరిపారు.

ఇప్పుడు రైళ్ళు ఏవీ సక్రమముగా నడవడంలేదు. వేళకు రాకపోవడము వల్ల ప్రయాణీకులుఅందులో పెండ్లిండ్ల కాలంలో పడుతున్న ఆవస్థలు ఇంతా అంతాకాదు. దానికితోడు మితిమీరిన ఎండలుఒకటి. అందుచేత రైల్వే అధికారులు ఈ రద్దీని తొలగించి ప్రయాణీకులకు సౌకర్యం కలుగచేయాలి. వారిప్రయాణాలు సుఖవంతంగా ఉండేట్లుచేయాలి. రైల్వేశాఖ అధికారులు త్వరలో రైలువేళలను మార్పు చేయడానికి ఆలోచిస్తున్నారని తెలిసింది. ఇందునిమిత్తంగా సెంట్రల్ రైల్వే అధికారులు దక్షిణరైల్వే అధికారులు సమావేశం కానున్నారు.

ఈ సమావేశంలో వారు ప్రయాణీకుల సౌకర్యాలతో బాటుగా రాజధానినుంచి వెలువడే పత్రికలు ఆంధ్ర జిల్లాలకు సత్వరంగా పంపిణీచేసుకునేందుకు వీలుగాకూడా ఈ వేళలను మార్పుచేయాలి.

హైద్రాబాదుకు విజయవాడ వద్ద గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌కు కలిపే ఒక ప్రయాణీకుల బోగిని తగిలించాలి.

ప్రతిరైలూ పొటర్ సిగ్నల్స్ వద్ద అనేక నిమిషాలు, గంటలు అనవసరంగా నిలబడకుండా సెంట్రల్ రైల్వే దక్షిణరైల్వేలమధ్య పొంతన వుండేట్లు అధికార్లు చూసుకోవాలి.

పోతే రైలుస్టేషన్‌లో ముఖ్యంగా విజయవాడ, ఖాజీపేట, గుంటూరు, తెనాలి, గుడివాడ మొదలయినచోట్ల అమ్మే ఫలహారాలను ఉన్నత ప్రమాణాలలో తయారు చేయించాలి. ప్రతి చోటా మంచినీరు ప్రయాణీకులకు అందించాలి. ముఖ్యముగా దోర్నకల్ లోనూ, ఖాజీపేటలోనూ మంచి నీరుకు ప్రయాణీకులు ఎంతో అవస్థ పడుతున్నారు.

ఖాజీపేటలో గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లు రెండూ కలిసినతర్వాత హైదరాబాదు వచ్చేబండిని కలపడానికి ఎంతో కాలయాపన జరుగుతున్నది. దీనిని తగ్గించడంద్వారా ప్రయాణ సమయాన్ని తగ్గించ వచ్చును.

హైద్రాబాదులో బయలు దేరే రాత్రిపూట బండ్లలో లైట్లు ప్రారంభంనుంచీ వేసిఉంచితే మూడవ తరగతి ప్రయాణీకుల "బర్తుల" చికటి బజారు వుండదు.

(మొదటి పేజి తరువాయి)

"మీ ప్రధానికిగల లక్ష్యాల తోనే మాఅధ్యక్షుడుకూడా పనిచేస్తున్నాడు" అని జాన్సన్ ప్రకటించగా హర్షధ్వనులు చెలరేగాయి. ఆయన తన భార్యను కూడా జనానికి పరిచయం చేశాడు. ఇంతలో కొందరు ప్రక్క దుకాణాలలోకివెళ్ళి కొన్ని పుష్పమాలలు కొని తెచ్చి జాన్సన్ మెడలో వేశారు. "ఇండియాజిందాబాద్" "ఇండియా అమెరికా స్నేహం వర్ధిల్లుగాక" అని ఆతడు నినాదాలు చేశాడు.

రాజఘాట్ లో శ్రద్ధాంజలి

నిన్నసాయంత్రమే జాన్సన్ రాజఘాట్‌కువెళ్ళి గాంధీజీ సమాధిపై కాశ్మీర్ రోజాలను దోసిలితో చల్లి శ్రద్ధాంజలి నర్పించాడు. తర్వాత నిమిషం సేపుమౌనముగా నిలబడి సమాధికి ప్రదక్షిణంచేశాడు. జాన్సన్ వెంట అమెరికా రాయబారి గాల్‌బ్రెత్, కెన్నడీబావ, సోదరిఅగు స్టీఫెన్ స్మిత్ దంపతులుకూడా ఉన్నారు.

తిరిగివస్తూ రాజఘాట్ ఉద్యానంలో కనిపించిన కొందరు కాలేజీయువతులతో జాన్సన్ మాట్లాడి తన భార్యను వారికిపరిచయంచేసి వారితో ఫొటోదిగాడు.

ఆ తర్వాతనే రెడ్‌ఫోర్టుకు వెళ్ళి అరగంటసేపు అక్కడి విశేషాల్ని తిలకించాడు.

లిండాజాన్సన్ నేటి ఉదయము కూడా 45 నిమిషాల పాటు ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపారు. ఆతరువాత జాన్సన్ ఆగ్రాకు వెళ్ళాడు. ఈ చర్చలపై సంయుక్త ప్రకటన నేడుగాని లేదా రేపుగాని వెల్వడ వచ్చునని తెలుస్తున్నది.

తనకూ జాన్సన్‌కు మధ్య జరిగిన చర్చలు సుహృద్భావ పూర్వకంగా సాగిపోయాయని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు తెలిపారు. ఆగ్నేయాశియా ప్రాంతంలోని ఆర్థికాభివృద్ధి సమస్యల్ని కాము చర్చించినట్లు నెహ్రూ అన్నారు. వివిధ దేశాలలో వివిధ తీరులు పరిస్థితులున్నందున ఒకేతీరున వ్యవహరించడము వీలుకాదని ఆర్థిక సహాయము మూత్రము అవసరమని అది ప్రజలకు అందాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

నేడు శ్రీ నెహ్రూ విమానాశ్రయములో విలేఖరులతో ముచ్చటిస్తూ యీ అంశాలు పేర్కొన్నారు. తరువాత నాలుగు దినాల నేపాల్ పర్యటనపై అస్సాం రాష్ట్రానికి వెళ్ళారు. ఆయన యీ మధ్యాహ్నము గౌహతి చేరుకున్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కాంగ్రెసు పార్టీ

పట్టణ కమిటీ, స్వతంత్ర సభ్యుల చేరిక

మహబూబునగరం, మే 19

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదేశానుసారం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మహబూబునగరం పురపాలక సమితికి ఎన్నికయిన సభ్యులందు కాంగ్రెసులో చేరదలచిన వారినుండి ప్రమాణపత్రములు 15 వ తేదీవరకు దాఖల్ చేయుటకు కోరియుండిరి. తదనుసారంగా పట్టణ కమిటీ తరపున పోటీ చేసి ఎన్నికయిన దిగువ సభ్యులు, స్వతంత్రముగా పోటీ చేసిన సభ్యులు కాంగ్రెసులో చేరుతున్నట్లు ప్రమాణ పత్రములు దాఖల్ చేసినారు:

శ్రీయుతులు: యం. రాంరెడ్డి, నరసింహారెడ్డి, బాల్ నాగయ్య, బాల్ కిష్టయ్య (పట్టణకమిటీ తరపున ఎన్నికైన సభ్యులు); శ్రీయుతులు: అబ్దుల్ రహీం, హసన్ అలీ మీర్జా, నరసింహులు (స్వతంత్రులుగా ఎన్నికయిన సభ్యులు); శ్రీయుతులు: యిబ్రాహీం అలీ అన్వార్, యస్. శరణప్ప, అబ్దుల్ గని, మహబూబుఅలీనుసరతు, అబ్దుల్ రహిమాన్ మవురు, సత్తూరురంగయ్య, సత్తూరురామలింగం, కనికె బుచ్చన్న, కొండారెడ్డి (పౌరకాంగ్రెసు తరపున ఎన్నికయిన సభ్యులు.) పురపాలక కాంగ్రెసు పార్టీ సమావేశము జిల్లా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ కె. సిద్దిలింగప్ప అధ్యక్షతన 21వ తేదీన జరుగును. ఈ సమావేశంలో అధ్యక్ష ఉపాధ్యక్షులఎన్నికలుజరుగును. వి. సి. సి. నుండి శ్రీ రంగారెడ్డి (ఎం.ఎల్.ఏ) పర్యవేక్షకుడుగా వచ్చుచున్నారు.

విమాన ప్రమాదంలో నలుగురి మృతి

మాస్కో, మే 19

సోవియట్ యూనియన్‌లో జరిగిన ఒక విమాన ప్రమాదములో నలుగురు సోవియట్ జనరల్‌లు ఒక కల్నల్ మరణించినటుల టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, మే 19	
ప్రారంభం	33-28
ముగింపు	33-35

ఆంధ్ర ప్రదేశ్ లలితకళా అకాడమి

హైద్రాబాద్, మే 19

ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి వ్యవస్థకు ఒక సవరణను ప్రతిపాదించి, సాధారణ సంఘం, కార్యనిర్వాహకవర్గం సభ్యులసంఖ్యను తగ్గించింది. సాధారణ సంఘానికి, కార్యనిర్వాహక వర్గానికి ఆర్థికసంఘానికి క్రింది వారిని సభ్యులుగా నియమించింది:-

సాధారణ సంఘం: 1. రాష్ట్రప్రభుత్వం ఇద్దర్ని నియమిస్తుంది. అందులో ఒకరు విద్యాశాఖ నుంచి వుంటారు. వీరిలోనే ఒకరు కోశాధికారిగా వ్యవహరిస్తారు.

శ్రీయన్. రమేశన్, ఐ.ఏ.యస్‌కి పురావస్తుశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు కోశాధికారి. క్యురేటర్, హైద్రాబాదు ప్రదర్శనశాల, హైద్రాబాదు.

2. రాష్ట్రంలోవున్న మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాలలోని కళా సంస్థలనుంచి ఒక్కొక్క ప్రతినిధి: (అ) శ్రీకొండూరు వీరరాఘవాచార్యులు, ఆంధ్ర శిల్పకళా పరిషత్తు కార్యదర్శి, తెనాలి, గుంటూరు జిల్లా ఆంధ్ర విశ్వవిద్యాలయము. (ఆ) ఫియాజుద్దీన్, ప్రధాన పట్టణ ప్రణాళికా నిర్మాత, హైద్రాబాద్. ఉస్మానియా విశ్వవిద్యాలయం. (ఇ) కల్లూరి సుబ్బారావు, శాసన సభ్యుడు, ఎం.ఎల్.ఏ క్వార్టర్స్, హైద్రాబాద్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం.

3. రాష్ట్రప్రభుత్వము సూచించిన ఇరువురు సభ్యులు: (అ) శ్రీఎల్.ఎన్. గుప్త, ఐ.ఏ.ఎస్., ప్రభుత్వ కార్యదర్శి, ఆరోగ్యం, గృహనిర్మాణం, పురపాలక పరిపాలనాశాఖ, హైద్రాబాదు. (ఆ) శ్రీ వి. యల్. దేవ్‌కర్, అసిస్టెంటు డైరెక్టరు, సాలార్‌జంగ్ ప్రదర్శనశాల, గ్రంథాలయం, హైదరాబాదు.

4. రాష్ట్రప్రభుత్వము పేర్కొన్న ప్రఖ్యాత వ్యక్తులు ముగ్గురు: (అ) శ్రీవి.ఆర్. చిత్ర, చిత్రకూటము వాల్తేరు. (ఆ) శ్రీ యన్.యన్. చేమకూర్, 28- అప్పాస్వామి కోయిల వీధి, మైలాపూరు, మద్రాసు-4. (ఇ) శ్రీ పి.టి. రెడ్డి, కల్పన పరిశ్రమలు, నారాయణగూడ, హైద్రాబాదు. (5) వివిధ కళారంగాల నుంచి రాష్ట్రప్రభుత్వం నామినేటు చేసిన తొమ్మండుగురు వ్యక్తులు: (అ) శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి హిమాయత్‌నగర్, హైద్రాబాదు. (ఆ) శ్రీమతి దామెర్ల సత్యవాణి, "దామెర్ల హౌస్" రాజమండ్రి. (ఇ) శ్రీ ఎల్.వి.వి. చౌదరి, రిటైర్డు అసిస్టెంటు ఇన్‌కమ్‌టాక్స్, కమీషనర్ వెదసరిగళ్లు, వయా: పామర్రు, కృష్ణా జిల్లా. (ఈ) శ్రీ ఎ.ఎస్. రామన్, "ఇలుస్ట్రేటెడ్ ఆఫ్ ఇండియా" సంపాదకుడు, బొంబాయి. (ఉ) శ్రీ వి. కుమారిలస్వామి, 1/1581, చర్చి రోడ్డు, కాశ్మీర్ గేట్, ఢిల్లీ-6. (ఊ) శ్రీ వి.ఎ. రామారావు, విజయ గార్డెన్స్, మద్రాసు-28. (ఋ) శ్రీ మజీదుల్లా, రిటైర్డు డిప్యూటీ పోలీసు కమీషనరు, హైద్రాబాదు. (ఋ) శ్రీ సంజీవదేవ్, తమ్మపూడి పోస్టు, గుంటూరు జిల్లా. (ఎ) శ్రీమతి వి. కరుణారావు, ఆద్దేపల్లిభవనం, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా.

6. అకాడమి గుర్తించిన వివిధ కళా సంస్థలకు చెందిన పన్నెండు మంది ప్రతినిధులు: శ్రీయుతులు: అంకాల వెంకట సుబ్బారావు, ఎ.వి. ఎన్. స్కూలఫ్ ఆర్టు, రెస్టుహౌస్, భీమవరం. గుర్రంమల్లయ్య మాచర్ల పోస్టు, గుంటూరుజిల్లా. జి.వి. సుబ్బారావు, 8, 7వ మెయిన్ రోడ్డు, రాజా అన్నామలైపురం, మద్రాసు- 28. కొత్తా రామమోహనశాస్త్రి, 5/108 హనుమాన్ పేట. విజయవాడ- 2. మొక్కపాటి కృష్ణమూర్తి అగ్రహారం ఏలూరు. వరదా- వేంకటరత్నం, రామారావు ఆర్టు గ్యాలరీ డైరెక్టరు రాజమండ్రి. ఎ. పైడిరాజు, స్కూల్ ఆఫ్ ఆర్టు అండ్ క్రాఫ్ట్సు, విజయనగరం సిటీ. పొచ్.ని. రామగోపాల్, గవర్నమెంటు స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు, పి.టి. మద్రాసు-8. కె. శేషగిరిరావు, ప్రభుత్వ లలిత కళల కళాశాల, గన్‌ఫౌండ్రీ, హైద్రాబాదు. వి. మధుసూదనరావు, ప్రభుత్వ లలిత కళల కళాశాల, గన్‌ఫౌండ్రీ. హైద్రాబాదు. కె. రాజయ్య సిద్దిపేట, మెదక్ జిల్లా. ఎ. గోపాలకృష్ణ ప్రాంతీయ చేతిపనులసంస్థ, బర్కత్‌పూరా, హైద్రాబాదు. కార్యనిర్వాహకవర్గం: శ్రీయుతులు ఎన్.నరోత్తమరెడ్డి, అధ్యక్షుడు, యన్. యన్. చేమకూర్, ఉపాధ్యక్షుడు యల్.యన్.గుప్త, ఐ.ఏ.యస్. కార్యదర్శి, యన్. రమేశన్, ఐ. ఎ. యన్. కోశాధికారి. అంకాల వెంకట సుబ్బారావు, ఏ.వి.యన్. ఆర్టు పాఠశాల, భీమవరం, సభ్యుడు. వి. ఆర్. చిత్ర, చిత్రకూటం, వాల్తేరు సభ్యుడు. శ్రీమతి దామెర్ల సత్యవాణి, దామెర్ల కుటీరం, రాజమండ్రి సభ్యురాలు. దేవీప్రసాద్ నారాయణరావు వి. వి. అప్పలస్వామి పిళ్ళేవీధి, మద్రాసు-12 సభ్యుడు. శ్రీ యల్. వి. వి. చౌదరి, రిటైర్డు అసిస్టెంట్ ఇన్‌కంట్రాక్స్ కమిషనర్ పెదసంగల్లు, వయా, పామర్రు కృష్ణాజిల్లా సభ్యుడు. ఆర్థిక సంఘం: 1. శ్రీ యన్. నరోత్తమరెడ్డి, అధ్యక్షుడు, అధ్యక్షుడు ఎక్స్‌అఫీషియో 2. శ్రీయన్.రమేశన్, ఐ ఏ యస్.కోశాధికారి, కోశాధికారి-ఎక్స్-అఫీషియో 3. శ్రీయల్. ఎన్. గుప్త, ఐ. ఏ.యస్. సభ్యుడు. (ప్రభుత్వం సూచించిన వ్యక్తి) 4. శ్రీ ఫెజుద్దీన్ సభ్యుడు. (సాధారణ సంఘం ప్రతినిధి) 5. శ్రీమతి వి. కరుణారావు సభ్యురాలు. (కార్యనిర్వాహక సంఘం ప్రతినిధి.)

నిర్బంధ ప్రాథమిక విద్యాగోష్ఠి

జోగిపేట, మే 19

జోగిపేట పంచాయతీ సమితి అధ్వర్యాన స్థానిక ఉన్నత పాఠశాల భవనంలో యిటీవల జరిగిన సార్వజనీన నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య అనే అంశంపై జరిగిన గోష్ఠి సమావేశానికి మెదక్ జిల్లా పరిషత్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ డి. చంద్రయ్య అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు కె. లక్ష్మారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శ్రీ చంద్రయ్య చేసిన అధ్యక్ష ప్రసంగంలో యీ పథకం బ్లాక్ గ్రామాలందు అమలు జరుపుటలో సర్పంచ్‌లు, విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మద్రాస్ సెంట్రల్ డివిజన్ (దక్షిణ) సెంట్రల్ పి డబ్ల్యు డి బిల్డర్స్ రోడ్, టీల్ పాక్ మద్రాసు-10 భారతాధ్యక్షుని తరపున విశాఖపట్నం, పోర్టు హౌల్ ఆర్గనైజేషన్‌కు ఆఫీసు మరియు వసతి గృహముల నిర్మాణమునకు సి. పి. డబ్ల్యు. డి. అర్హతగల కంట్రాక్టర్లు మరియు రైల్వేల ఎమ్. ఇ. ఎస్. మరియు రాష్ట్ర పి డబ్ల్యు. డి. జాబితాలలో అంగీకరించబడిన కంట్రాక్టర్ల నుండి 30-5-61 సా॥ 3-00 గం॥ అందునట్లు సీల్డు ఐటం రేట్ టెండర్లు కోరుచున్నారు. అంచనా ఖరీదు రు. 89,124/- టెండర్లు అదేరోజు సా॥ 3-15 గం॥ తెరువబడును. కోరబడిన డిపాజిట్ పైకం రు. 2,228/- ట్రెజరీలోగాని/లేక స్టేట్ రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని చెల్లించి రసీదును టెండరు వెంట జతపరచవలెను టెండరు ఫారములు రు. 5/- (వాపసు యివ్వబడవు) చెల్లించిన పైవారి కార్యాలయములో 29-5-61 సా॥ 5-00 గం॥ వరకు పొందవచ్చును. పైవిధముగా కోరబడిన డిపాజిట్ పైకము చెల్లించిన రసీదులులేని టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

DA-925[5]/61

విలువైన ఆస్తుల అమ్మకం

నికరమైన ఆదాయమునకు లేక మంచి సౌకర్యములతో నివసించుటకు దిగువఆస్తులలో మీకునచ్చినదానిని స్వంతముచేసుకోవలసినదిగా మా సలహా.

	ఆస్తి	ప్రదేశము	వైశాల్యం	విలువ రు.
1.	చిన్న ఇల్లు	ఖైర్తాబాద్	250 చ. గ.	రు. 11000
2.	,,	బషీర్‌బాగ్	200 చ. గ.	16000
3.	,,	కాచిగూడ	250 చ. గ.	11000
4.	నిర్మాణంలోవున్న ఇల్లు	మన్‌సాహెబ్‌టాంక్	900 చ. గ.	14000
5.	చిన్న ఇల్లు	హిమాయత్‌నగర్	600 చ. గ.	15000
6.	మధ్యస్థపైజు ఇండ్లు	సీతారాంబాగ్	900 చ. గ.	25000
7.	ఇల్లు మరియు తోట	అమీర్‌పేట్	2420 చ. గ.	30.00
8.	ఇల్లు	హిమాయత్‌నగర్	350 చ. గ.	30000
9.	4 మల్లీలు	ఇసామియాబజార్	—	6500
				కిరాయ రు. 69-28

పెద్ద ఇండ్లు

1.		హిమాయత్‌నగర్	700 చ. గ.	60000
2.		,,	900 చ. గ.	90000
3.	పెద్ద బంగ్లా	పైదర్‌గూడ	3000 చ. గ.	100000
4-	,,	సోమాజిగూడ	800 చ. గ.	85000

తనిఖీ కొరకు మరియు కావలసిన సమాచారమునకు మాతో సంప్రదించండి:

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్,

లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్, హైద్రాబాద్ ఆం. ప్ర.

(Bahar)

టెండరు నోటీసు

నిజామాబాద్ నీటి సరఫరా అభివృద్ధి స్కీము కై 47 అడుగుల ఆంతరంగిక వ్యాసముగల హైడ్రోక్లోరినేటర్లు రెండు ఫిల్టర్ మరియు కెమికల్ హౌస్ ఒకటి సర్డ్ డెయిన్ సిమ్స్ విట్లతోసహా నిర్మించుటకు తదితర అనుబంధ పనులకు ఏకమొత్తపు కాంట్రాక్టుకై సీల్డు టెండర్లను 19-6-61 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్తు "కాపాలా" ఎ. సి గార్డ్స్ హైద్రాబాద్-4. సీల్డు టెండర్లను కోరుచున్నారు. టెండర్లు అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు విప్పబడగలవు.

పది రూపాయల ఇరువది నయాపైసలు అమ్మకము పన్నుతో సహా చెల్లించి దిగువ సంతకం చేయబడిన వారి వద్ద వివరములుగల టెండరు నోటీసు షెడ్యూలు ఇతర వివరముల పొందవచ్చును. ఈ మొత్తము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పట్టణ నీటి సరఫరా మరియు డ్రైనేజి డివిజన్ వరంగల్ పేర "పి. డబ్లు. డి III" ఖాతాపై జమకట్టబడగలదు. ఇతర చెల్లింపులగూడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్బన్ వాటర్ సప్లయి మరియు డ్రైనేజి డివిజన్ వరంగల్ పేర జమకట్టి చలాన్‌ను సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు దరఖ